

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 18, అక్టోబర్ 2024 | 16 పేజీలు


## ప్రతి ఒక్కరికి మధుమేహ, బీపీ పరీక్షలు నిర్వహించాలి...



16లో.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

# ప్రలోభాలకు.. చెరువుల కబ్జాలు..!

మహబూబాబాద్, ప్రభాతవార్త:

జిల్లాకేంద్రంలో మచ్చలేని నాయకులమని చెప్పుకుంటున్న అధికార పార్టీ నాయకులు స్థానిక నిజాం చెరువు కబ్జాకు పాల్పడ్డారు. గతంలో అధికారుల అండదండలతో చెరువు భూములను యదెచ్ఛగా ఆక్రమించుకొని ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్‌లపై ఎన్‌వోసిలు లేఅవుట్‌లతో అక్రమ నిర్మాణాలు చేపట్టారు. చేపట్టిన అక్రమ నిర్మాణాలు చిన్న పిల్లవాడు చూసినా ఇది చెరువు అని చెప్పే విధంగా ఉండడం విడ్డూరం. చెరువుకే లేఅవుట్‌లు ఎన్‌వోసిలు తెచ్చి తాము ఆడిందే ఆట, పాడిందే పాటగా మానుకోట నిజాం చెరువును పూర్తిగా నిర్వీర్యం చేశారు. అసలు నిజాం చెరువు మొత్తం 642 సర్వే నెంబరులో 29.19ఎకరాల విస్తీర్ణం కలదు. (పూసపల్లి రోడ్డుపైకి నీరు అదేవిధంగా తాళ్లపూసపల్లి వైపు ఉన్న ట్రైన్ లైన్‌ను తాకేవిధంగా విస్తీర్ణం కలిగిన అతిపెద్ద నిజాం చెరువు నేడు కబ్జాకోరుల చెరలో చిక్కి సగానికి పైగా కబ్జా పాలైంది.గతంలో ఇదే చెరువును పట్టణానికి చెందిన పేరుమోసిన నాయకులు చెరువును కబ్జాచేసి అమాయకులకు స్థలాలను విక్రయించడం జరిగింది.





2లో..

సదరు నాయకులు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ జెండా మోస్తూ తమ అక్రమాలు బయటపడకుండా కాపాడుకోవడం పనిగా పెట్టుకున్నారు. ఇదే నాయకుడు గతంలో నిజాం చెరువు పక్కన కొంత పట్టా భూమిని కొనుగోలు చేసి అదే అదునుగా...

- నిజాం చెరువులో నిర్మించిన అక్రమ నిర్మాణాలు
- చెరువు భూములను ఎఫ్‌టిఎల్,బఫర్‌జోన్‌లకు ఎన్‌వోసిలతో లేఅవుట్‌లు ఎలా వచ్చాయి..?
- చెరువు అసలు విస్తీర్ణం 29.19ఎకరాలు
- సగానికిపైగా మాయమైన చెరువు విస్తీర్ణం
- అధికారుల అండదండలతో అక్రమార్కుల కబ్జాలు

# విద్యార్థుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటం

పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ తక్షణమే విడుదల చేయాలి.

వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థుల భారీ ర్యాలీ, రాస్తారోకో, ధర్నా



16లో..

# నర్సంపేటలో గుట్టు చప్పుడు కాకుండా గుట్కా వ్యాపారం



2లో..

బ్రతుకుదెరువు కోసం వచ్చి కోట్లకు పడుగలెత్తిన వ్యాపారులు

ప్రభాతవార్త- నర్సంపేట:

నిషేదిత గుట్కా వ్యాపారం నర్సంపేటలో గుట్టు చప్పుడు కాకుండా సాగుతుంది. ఒకప్పుడు ప్రభుత్వ అనుమతితో కొనసాగిన నేడు నిషేదం విధించినప్పటికి దొంగచాటుగా గుట్కా దందా విపరీతంగా కొనసాగుతుంది. గత కొన్ని సంవత్సరాలుగా నర్సంపేటలో కొంత మంది వ్యాపారులు పేరుకే కిరాణం షాపులు నడుపుతూ తెరచాటున గుట్కా వ్యాపారం చేస్తూ కోట్లకు పడుగలెత్తారు. రాజస్థాన్ నుండి వరంగల్‌కు జీవనబృతి కోసం మార్వడీలు వరంగల్ కేంద్రంగా గుట్కా వ్యాపారం చేస్తూ నర్సంపేటలో కొంత మంది కిరాణ వ్యాపారస్తులతో సంబందాలు పెట్టుకొని నిత్యం వరంగల్ నుంచి నర్సంపేటకు దొంగచాటుగా రవాణా చేస్తున్నారు.

## సహకారం 'పరపతి' పెంచండి...



2లో..

దళారులకు కొమ్ముకాస్తున్న సొసైటీ డైరెక్టర్ అక్రమాలపై కలెక్టర్ కి వినతి పత్రం అందించిన ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కొర్స.నరసింహమూర్తి.

కత్తిగూడెం పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో జరిగిన అక్రమాలపై విచారణకి కలెక్టర్ ఆదేశం..

# మచ్చలేని నాయకులమని చెప్పుకుంటూ... చెరువుల కబ్జాలు..!

మొదటిపేజీ తరువాయి

పక్కన ఉన్న నిజాం చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్‌లు, నిజాం చెరువు ఫారెస్ట్‌లో ఉన్న భూ విస్తీర్ణాన్ని కలుపుకొని ప్లాట్లుగా మార్చి బై నెంబర్లతో విక్రయించాడని ప్రజలు ఆరోపిస్తున్నారు. అప్పుడున్న రాజకీయ పలుకుబడితో అధికారుల అండదండలతో చెరువు భూమినే కబ్జా చేశాడని పలువురు విమర్శిస్తున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నిజాం చెరువు నిండి విక్రయించిన ప్లాట్ల కట్టిన ఇండ్లలోకి నీరు ప్రవేశించింది. ఇది ఇలా ఉండగా గత కలెక్టర్ కూడా నిజాం చెరువు పక్కన ఉన్న ఇండ్లను సైతం కూల్చే క్రమంలో వాటికి సంబందించిన పూర్తి వ్యాపులను పరిశీలించి అక్రమ నిర్మాణాల మార్కింగ్ కూడా చేశారు. చెరువులో కట్టిన ఒక రెస్ట్ హౌస్‌ను కూడా మున్సిపల్, రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. కొనుగోలు చేసిన బాధితులు లోబడిబో మంటూ మోరపెట్టుకోవడంతో సదరు నాయకుడు ఆనాటి అధికార పార్టీ నేతలను ప్రలోభాలకు గురిచేసి కూల్చకుండా ఆపివేయించారు. బాధితులతో కోర్టులో సైతం కేసు వేయించి విషయాన్ని ప్రక్కదారి పట్టించే యత్నం చేశారు. మానుకోట జిల్లాకు ఇటీవల ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా ఈ ప్రాంత పర్యావరణ వేత్తలు అధికార పార్టీ ఎమ్మెల్యే మానుకోట చెరువుల కబ్జాలపై ముఖ్యమంత్రికి తెలుపగా ముఖ్యమంత్రి దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులకు మౌకిక ఆదేశాలు జారీచేస్తూ ఈ ఆదేశాలనే ఉత్తర్వులుగా పరిగణించాలని ముఖ్యమంత్రి చెప్పడం గమనార్హం. ముఖ్యమంత్రి పర్యటన పూర్తి అయి కూడా నెలలు గడుస్తున్నా ఇట్టి విషయంపై జిల్లా అధికారులు ఇంత వరకు కబ్జాదారులకు ఎలాంటి నోటీసులు కూడా ఇవ్వకపోవడంతో ప్రజల్లో పలు అనుమానాలకు తావిస్తుంది. పేదోడు తలదాచుకోవడం కోసం జానెడు జాగ కూడా దొరకని ఈ రోజుల్లో బడా నాయకులు ఏకంగా ఎకరాల్లో చెరువుల భూములను కబ్జాలకు పాల్పడి యదేచ్ఛగా విక్రయిస్తూ కోట్లకు పడగలెత్తారు. జిల్లాకేంద్రంలో ఉన్న ఇతర చెరువుల పరిసర ప్రాంత ప్రజలకు ప్రభుత్వం నోటీసులు ఇచ్చి నిజాం చెరువును ఆక్రమించుకున్న వారికి నోటీసులు ఇవ్వకపోవడంతో సదరు నాయకులు మరోసారి తమ లాబియింగ్ మంత్రాన్ని ఉపయోగిస్తున్నారా అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

**-కబ్జాల్లో కొందరు కాదు అందరూ..**

జిల్లాకేంద్రంలో నిజాం చెరువు కబ్జాలో అన్నిపక్షాల నేతలు ఉండడం విశేషం. ఏ ఒక్క పార్టీతో సంబంధం లేకుండా చెరువును కబ్జాచేయడంలో తమ పాత్రను భేషజాలు లేకుండా పోషిస్తూ లూటికి పాల్పడ్డారు. ఈ అక్రమ నిర్మాణాల్లో ఇండ్లే కాకుండా కాలేజిలు ఉండడం విశేషం. జిల్లాలోని ఆర్టీసీ డిపో పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రముఖ ప్రైవేట్ కళాశాల కూడా నిజాం చెరువులోనే కొంతభాగం ఉందని పలువురు ఆరోపిస్తున్నారు. గతంలో ఇదే కళాశాలపై మత్స్యకారులు పలు సందర్భాల్లో నీటిపారుదల శాఖకు పిర్యాదు చేయగా పైపైనే సర్వేలు చేసి చేతులు దులుపుకున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. కాలేజి కబ్జా కాగానే మరికొంతమంది నేతలు చుట్టూప్రక్కల చెరువు భూములను కబ్జాచేసి ఇండ్లు కూడా నిర్మించుకున్నారు. ఇప్పటికైగా జిల్లా అధికార యంత్రాంగం నిజాం చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్‌లను పరిరక్షించి అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించి రాబోయే తరాలకు పర్యావరణాన్ని పరిరక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు.

# నర్సంపేటలో గుట్టు చప్పుడు కాకుండా గుట్కా వ్యాపారం

మొదటిపేజీ తరువాయి

నర్సంపేటలో ప్రధాన సెంటర్లు అయిన అంబేద్కర్ సెంటర్ అంగడి సెంటర్, వరంగల్ రోడ్డు సెంటర్‌లో కిరాణ షాపుల వారు ఈ గుట్కా వ్యాపారం కొనసాగిస్తున్నారని అనేందుకు నిదర్శనంగా బుదవారం స్థానిక పోలీసులు మనోహర కిరాణంలో గుట్కాలు స్వాధీనం చేసుకున్న సంఘటన చూస్తే తెలుస్తోంది. అదేవిధంగా అంబేద్కర్ సెంటర్‌లో రాజస్థాన్ నుంచి బ్రతుకు దెరువు కోసం వచ్చిన ఓ వ్యక్తి రెండు కిరాణం షాపులు నడుపుతూ గుట్కా అంబర్ ప్యాకెట్లను జీవనాధారంగా ఎంచుకున్నారు. అదేవిధంగా అంగడి సెంటర్‌లో ఓ వ్యక్తి కిరాణం షాపు పేరుతో ప్రతి రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు దొంగచాటుగా గుట్కాలు విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. నర్సంపేటకు చెందిన ఈ ముగ్గురు వ్యాపారస్తులు అట్టపెట్టెల్లో గుట్కాలను ప్యాక్ చేసి డివిజన్‌లోని నల్లబెల్లి, దుగ్గొండి, ఖానాపురం, చెన్నారావుపేట, నెక్కొండ మండల కేంద్రాలకే కాకుండా కేసముద్రం, తొర్రూరు లాంటి పట్టణాలకు రవాణా చేస్తున్నట్లు తెలిసింది. వీరి ద్వారా చిల్లర వ్యాపారస్తులు గుట్కాలను కొనుగోలు చేసి టూవిలర్లపై గ్రామాలలోని కిరాణం షాపులు, పాన్‌షాపులలో గుట్కాలను విక్రయిస్తున్నారు. ఒకప్పుడు రూపాయలు రెండుకు లభించే గుట్కా అంబర్ ప్యాకెట్లు నేడు ఒక్కోటి రూపాయలు 20 నుంచి రూపాయలు 30 వరకు కొనుగోలు చేసి గుట్కా తింటూ ఆరోగ్యం పాడు చేసుకుంటున్నారు. ముఖ్యంగా చదువుకునే యువత మొదలుకొని కార్మికులు గుట్కాలకు వ్యసనంగా మారి రోజుకు ఐదు నుంచి పది గుట్కాలను తింటున్నారు. గుట్కాలను నియంత్రించాల్సిన పోలీసులు పట్టి పట్టనట్లు నామమాత్రంగా దాడులు చేయడం వల్ల గుట్కా వ్యాపారస్తులు ఆడిందే ఆటగా సాగుతుంది. అధికారుల నిర్లక్ష్యం వలన వీరి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతూనే ఉంది. తినడానికి గుట్కా కేవలం ఐదు నుంచి 10 రూపాయలే అయినప్పటికి ఈ దందా చేసే వారు కోట్లకు పడుగలెత్తారనే వాదనలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా పోలీసులు నిఘా పెడితే నర్సంపేటలో గుట్కా వ్యాపారస్తులు పట్టుబడే అవకాశం ఉందని పలువురు భావిస్తున్నారు. ఇదే కాకుండా పట్టణంలో యువకులు, గంజాయి మత్తుకు అలవాటు పడి సిగరేట్లలో గంజాయిని నింపుకొని తాగుతున్నారనే సమాచారం ఉంది. పట్టణ పరిసర ప్రాంతాలలో రహస్య ప్రాంతాల్లో యువకులు గంజాయి నింపిన సిగిరేట్లు తాగుతున్నట్లు తెలుస్తోంది. పోలీసులు మత్తు పదార్థాలపై నిఘా పెట్టి నిషేదించాల్సిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు.

**-గిర్నిబావిలో గుట్కాడాన్....**

డివిజన్‌లోని దుగ్గొండి మండలం గిర్నిబావి సెంటర్‌లో ఓ వ్యక్తి గుట్కా వ్యాపారాన్ని ప్రధాన వృత్తిగా ఎంచుకొని విచ్చలవిడిగా గుట్కా అంబర్ ప్యాకెట్లను రవాణా చేస్తున్నట్లు తెలుస్తోంది.



మండలంలోని ఓ గ్రామానికి చెందిన వ్యక్తి గిర్నిబావిలో అడ్డా వేసి కిరాణం షాపు పేరుతో వరంగల్‌లోని మార్వాడీల నుంచి గుట్కా అంబర్ ప్యాకెట్లు కొనుగోలు చేసి నిల్వ ఉంచి వరంగల్ నర్సంపేట ప్రధాన రహదారుల వద్ద ఉన్న మచ్చాపూర్ గీసుగొండ గ్రామాలతో పాటు సంగెం, మండల కేంద్రంతో పాటు ఆ మండలంలో ఉన్నటువంటి గ్రామాలకు ఉచిత రవాణా చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇతనిపై నిఘా పెట్టిన పోలీసులు గతంలో అరెస్టు చేసి రౌడీషీటర్ ఓపెన్ చేశారు. అయినప్పటికి ఆ వ్యక్తి తన జ్ఞావకాన్ని వదులుకోక అలానే కొనసాగిస్తున్నారు. వరంగల్‌కు చెందిన టాస్క్ ఫోర్సు పోలీసులు పలుమార్లు పట్టుకోవాలని ప్రయత్నించినప్పటికి పోలీసుల కన్ను కప్పి తన వ్యాపారాన్ని యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు. చిల్లర వ్యాపారంతో మొదలు పెట్టిన ఈ గుట్కా డాన్ నేడు లక్షాదికారిగా ఎదిగి విచ్చలవిడిగా గుట్కా వ్యాపారం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా పోలీసులు నిఘా పెట్టి గుట్కా వ్యాపారాన్ని అంతం చేయాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

# మహనీయుల జీవిత చరిత్రను భవిష్యత్ తరాలకు అందించాలి

**ఖమ్మం, అక్టోబర్ 17, ప్రభాతవార్త:**

ప్రతి సందర్భంలో భవిష్యత్తు తరాలకు మహనీయుల జీవిత చరిత్రను తెలియజేసి వారి ఆశయాల సాధన దిశగా కృషి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ అన్నారు. గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఆదికవి, రామాయణ గ్రంధ రచయిత మహర్షి శ్రీ వాల్మీకి జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మహర్షి వాల్మీకి రామాయణ గ్రంధాన్ని రచించి అనేక విలువలను సమాజానికి అందించారని, రామాయణం ద్వారా ఆదర్శ మానవుడికి ఉండవలసిన లక్షణాలు, మానవ సంబంధాలు, విలువలను మహకవి మనందరికి బోధించారని, మహకవి వాల్మీకి జయంతిని



అధికారికంగా పండుగ వాతావరణంలో జరుపుకోవడం సంతోషకరమని తెలిపారు. అనంతరం వక్తలు మహర్షి వాల్మీకి జీవిత విశేషాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి రాజేశ్వరి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి అరుణ, కలెక్టరేట్ వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్లు సిబ్బంది, బిసి సంఘం నాయకులు జక్కుల వెంకటరమణ, షకీన, వాల్మీకి సంఘం నాయకులు కె.ఉపేందర్‌రావు, డి.శ్రీనివాసరావు, ఎం.నరసింహారావు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం నగర అధ్యక్షులు జి.వెంకటరామయ్య, కార్యదర్శి గజవెల్లి లక్ష్మీ వరప్రసాద్, ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగబోయిన పుల్లారావు, ప్రధాన కార్యదర్శి కేతనబోయిన నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సహకారం 'పరపతి' పెంచండి...

**ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త:**

మంగపేట మండలం,కత్తిగూడెం పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో కొన్ని సంవత్సరాలుగా భూ స్వాములకు, దళారులకు కొమ్ము కాస్తున్నారని ఏ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహ మూర్తి విమర్శించారు. బుధవారం ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ను కలెక్టర్ కార్యాలయంలో కత్తిగూడెం పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో కొద్ది సంవత్సరాలుగా జరిగిన అక్రమాలపై వివరించేందుకు కలిశారు. కత్తిగూడెం పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రం అక్రమాలకు అడ్డాగా మారిందని కలెక్టర్ కు వివరించారు. ఫర్టిలైజర్ షాప్ ల యజమానులు దళారులుగా మారి రైతుల దెగ్గర చౌక ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేసి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు సహకార సంఘానికి విక్రయిస్తున్నట్టు నర్సింహామూర్తి కలెక్టర్ దృష్టి కి తీసుకెళ్లారు. సన్న చిన్నకారు, గిరిజన,గిరిజనేతర రైతులను నిలువున ముంచుతున్నారని తెలిపారు. ఆరుగాలం ఎండనక వాననక శ్రమించి పండిన పంటను మొత్తం దళారులు తన్నుకు పోతున్నారని అన్నారు. రైతులను తమ భూముల్లో కూలీలను చేస్తూ అధిక వడ్డీలకు పెట్టుబడి పెట్టి అందినకాడికి దోచుకుంటున్నారు అని తెలియజేసారు.రైతులు కానీ వారి పేర్ల మీద ధాన్యాన్ని అమ్మి లక్షల రూపాయలు దళారుల ఖాతాల్లో జమ ఆయన విషయం కలెక్టర్ కి వివరించారు. ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర నేరుగా దళారుల జేబుల్లోకి వెళ్లే విధంగా చేసేది సహకార సంఘంలో పని చేసే కొందరు అధికారులే అన్నారు. కత్తిగూడెం పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో జరిగిన విక్రయాలను పరిశీలిస్తే అధిక శాతం ఎరువులు,పురుగు మదుల షాపుల యజమానులు, రేషన్ డీలర్లు,ఎల్ఐసి ఏజెంట్లు, వడ్డీ వ్యాపారస్తులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు, సాఫ్ట్వేర్ ఇంజనీర్లు, విద్యార్థులు ఉన్నట్టు కలెక్టర్ కి సవివరంగా వివరించారు.సన్న చిన్న కారు రైతులకు వ్యవసాయ రుణాలు ఇవ్వకుండా ఫర్టిలైజర్ యజమానులకు, దళారులకు కోట్ల రూపాయలు ఇస్తున్నారని అన్నారు. పేద గిరిజన, గిరిజనేతర రైతులు దళారులను ఆశ్రయించి అధిక వడ్డీలకు పెట్టుబడులు తెచ్చి,తక్కువ ధరకు అమ్ముకొని నిలువునా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కత్తిగూడెం పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రం వేదికగా జరిగిన కోట్ల రూపాయల వ్యాపారం బడా బాబులకు అనుకూలంగా ఉన్నదని, ఈ అవినీతి బాగోతం కత్తి గూడెం పిఎసిఎస్ ధాన్ కొనుగోలు కేంద్రంలో బహిరంగంగా సమగ్ర విచారణ చేపట్టి కత్తిగూడెం పిఎసిఎస్ డైరెక్టర్ పై, వారికి సహకరించిన దోషులను కఠినంగా శిక్షించి,ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా,అనుమతులు లేని ఎరువుల దుకాణాలను తక్షణమే రద్దు చేయాలని కలెక్టర్ ని కోరినట్లు తెలిపారు.

**ఎల్ ఆర్ ఎస్, ఇందిరమ్మ పథకాలను గిరిజనులకే అమలు చేయాలి..**

ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ , ఎల్ ఆర్ ఎస్ పథకాలను షెడ్యూల్ ఏరియాలో గిరిజనులకు మాత్రమే వర్తింప జేయాలనీ, గిరిజనేతరులకు నిలిపి వేయాలని కలెక్టర్ ని కోరినట్లు ఆయన తెలిపారు. ఇందిరమ్మ కమిటీలు రద్దు చేయాలని, పెసా గ్రామసభల ద్వారానే లబ్ది దారుల ఎంపిక ప్రక్రియ చేపట్టాలని కలెక్టర్ కు వివరించి నట్లు తెలిపారు. లే ఔట్ రెగ్యులేజేషన్ విధానం షెడ్యూల్డ్ ఏరియాలో నిషేధం అన్నారు. 1/70 చట్టాన్ని ఉల్లంఘించేదిగా ఉందని అన్నారు. ఎల్ ఆర్ ఎస్ పథకాన్ని కూడా గిరిజనులకు మాత్రమే వర్తింపజేయాలనీ అన్నారు.

# మృత్యుమార్గం..!

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 17 :**

మణుగూరు-ఏటూరునాగారం రోడ్డు అధ్వానంగా మారింది.



మణుగూరు నుండి భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం బీటీపీఎస్ వరకు రోడ్డు గుంతలమయంగా తయారైంది. ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతల్లో వాహనదారులు పడి ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రతి నిత్యం ప్రమాదాలు ఈ మార్గంలో జరుగుతున్నాయి. వందలాది బొగ్గు, ఇసుక లారీలతోపాటు బస్సులు, ట్రాక్టర్లు, కార్లు, ద్విచక్రవాహనాలు పెద్ద సంఖ్యలో తిరుగుతున్నాయి. ఈ రోడ్డుపై గుంతలు ఏర్పడి కంకర తేలడంతోపాటు వర్షం పడటంతో ఆ నీరు గుంతల్లో నిలుస్తుంది. ప్రమాదకర గుంతల్లో వాహనదారులు పడి అనేక మంది తీవ్రంగా గాయపడుతున్నారు. ఇప్పటికే ఎంతో మంది మృత్యువాత పడ్డారు. అనేక మంది వాహనదారులు ఆర్థికంగా నష్టపోయారు. అయినప్పటికీ ఆర్అండ్‌బీ అధికారులు రోడ్డు మరమ్మతులు చేయకపోవడం ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ మార్గం గుండా ప్రయాణించాలంటేనే భయంతో వణికిపోతున్నారు. ప్రమాదాలు జరుగుతున్నాయని ఫిర్యాదు వచ్చినప్పటికీ అర్అండ్‌బి అధికారులు కనీసం గుంతలు పూడ్చడం లేదు. రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని పలుమార్లు అధికారులను కోరినప్పటికీ సమస్య పరిష్కారం కావడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు గుంతలు పూడ్చాలని ప్రయాణికులు, వాహనదారులు మండల ప్రజలు కోరుతున్నారు.

## జడ్పీ సీఈవోగా మాధురి షా

*జనగామ టౌన్, అక్టోబరు 17 ప్రభాతవార్త :*
జడ్పీ సీఈవో మాధురి షా గురువారం బాధ్యతలు స్వీకరించారు.



ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషాను కలెక్టరేట్‌లో జడ్పీ సీఈవో మర్యాదపూర్వకంగా కలిశారు. గుజరాత్ సెక్రటేరియేట్ సర్వీస్ 2018బ్యాచ్‌కు చెందిన మాధురిషా తెలంగాన రాష్ట్రానికి డిప్యూటేషన్‌పై వచ్చారు. గురువారం నుంచి జనగామ జిల్లా జడ్పీ సీఈవోగా విధులు నిర్వహించనున్నారు.

## కాంగ్రెస్‌పార్టీ నూతన గ్రామ కమిటీ ఎన్నిక

*తరిగొప్పుల, అక్టోబరు 17 ప్రభాతవార్త :*
అంకుషాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు వ్యక్తిగత కారణాలతో అధ్యక్ష పదవికి రాజీనామా చేసినందున నూతన అధ్యక్షున్ని మండల మైనార్టీసెల్



ప్రెసిడెంట్ ఎండి.యాకూబ్, గ్రామశాఖ కార్యకర్తల అందరి సమక్షంలో గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా కత్తుల సాయిరెడ్డి, ఉపాధ్యక్షుడు పోగుల మల్లయ్య, ప్రధాన కార్యదర్శి బట్టు సురేందర్‌రెడ్డి, ముఖ్య ప్రచార కర్త సంఘ కొమురెల్లి, ముఖ్య సలహాదారులుగా చిన్నముత్తి యాదయ్య, పిల్లి ప్రభాకర్, ముక్కెర ఐలయ్య, నాగపురి సదానందంగౌడ్‌లను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ సీనియం నాయకులు ముక్కెర ఐలయ్య, పోగుల దామోదర్, జంజాల సంతోష్, కర్ర మోహన్‌రెడ్డి, కార్యకర్తలు యువజన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అపరిచితుల పట్ల జాగ్రత్త

*బచ్చన్నపేట, అక్టోబరు 17 ప్రభాతవార్త :*
ప్రజలు అపరిచితుల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎవరైనా అనుమానితులు మీ చుట్టుపక్కల సంచరించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ ఎస్‌కె.హమీద్ అన్నారు. గురువారం పోలీస్‌స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడుతూ ఎవరైనా బ్యాంకులకు వెళ్లి డబ్బులు డ్రా చేసి వాటిని తీసుకుని వెళుతున్న క్రమంలో అపరిచిత వ్యక్తులు మీతోపాటు ప్రయాణించి మీ యొక్క దృష్టిని మరల్చి డబ్బులను దొంగతనం చేయుచున్నారని, ప్రజలు బ్యాంకులకు వెళ్లినప్పుడు నగదు తీసుకవెళ్లుతున్నపుపడు చుట్టుపక్కల ఎవరైనా అపరిచిత వ్యక్తులు మిమ్మల్ని గమనిస్తున్నట్లు అనిపించినట్లయితే వెంటనే డయల్ 100కు లేదా స్థానిక పోలీస్‌స్టేషన్‌కు, ఎస్ఐకి ఫోన్‌చేసి సమాచారం అందించాలని తెలిపారు.




## ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

*దేవరుప్పుల, అక్టోబరు 17 ప్రభాతవార్త :*
దేవరుప్పుల మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్



హుస్సేన్ ఆదేశాల మేరకు వాల్మీకి మహర్షి ఫోటోకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ కంబాల శ్రీధర్‌గౌడ్, వెంకటేష్, భాగ్యలక్ష్మి, సర్వేయర్ అరుణ జ్యోతి రికార్డు అసిస్టెంట్ మహేందర్‌రాజు, మంజుల ధరణి, ఆపరేటర్, నరేష్, అటెండర్లు యాకన్న, అక్బర్, చంద్రయ్య నరేష్ మదుసూదన్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలపై పోరాడే తెలంగాణ ఉపాధ్యాయ సంఘం

*బచ్చన్నపేట, అక్టోబరు 17 ప్రభాతవార్త :*
తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయసంగ బచ్చన్నపేట మండల శాఖ గురువారం మండలంలోని అన్ని పాఠశాలలో నూతనంగా ఉపాధ్యాయ



వృత్తిలో చేరిన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియచేస్తూ సభ్యత్వనమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిదంగా నల్గొండ, ఖమ్మం, వరంగల్ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరునమోదు కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు చల్లా తిరుపతిరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో జల్లా తపస్ ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి, మండల అధ్యక్షుడు భాస్కరుని పృథ్వీరాజ్, కార్యదర్శి నవీన్, రాష్ట్రకార్యవర్గ సభ్యులు ముసిని వేణుగోపాల్, జిల్లా నాయకులు రాములు, కోటి, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## చంద్రయ్య మృతిపట్ల మాజీమంత్రి నివాళులు

*దేవరుప్పుల, అక్టోబరు 17 ప్రభాతవార్త :*
దేవరుప్పుల మండలం కోలుకొండ గ్రామానికి చెందిన టీఆర్‌ఎస్‌పార్టీ సీనియర్ నాయకులు కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బోనగిరి యాకస్వామి తండ్రి చంద్రయ్య మృతిచెందగా ఆయన భౌతికకాయాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో పల్లా సుందర్‌రాంరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బస్వ మల్లేశం, మండలపార్టీ ప్రధానకార్యదర్శి చింతరవి, మాజీఎంపీపీ కొల్లూరి సోమయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మాచర్ల బాబు, కోలుకొండ గ్రామపార్టీ అధ్యక్షుడు గానుపాక ఎల్లేశ్, మండలపార్టీ సీనియర్‌నాయకులు ఆలకుంట్ల యాదగిరి, ఇంటి మల్లారెడ్డి కుతాటి నర్సింహులు, మహ్మద్‌ఖాసీం, కోతి ప్రవీణ్, ఏల సుందర్, వంగ అర్జున్ తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

## పెండింగ్‌లో ఉన్న ఫీజురియంబర్స్మెంట్ స్కాలర్ షిప్స్ విడుదల చేయాలి

### -పిడిఎస్యు నర్సంపేట డివిజన్ కార్యవర్గం

*నర్సంపేట, అక్టోబర్ 17, ప్రభాతవార్త*
పెండింగ్‌లో ఉన్న ఫీజురియంబర్స్మెంట్ స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి గుర్రం అజయ్ అన్నారు.గురువారం నర్సంపేట డివిజన్ కేంద్రంలో పిడిఎస్యు ఆధ్వర్యంలో స్థానిక వరంగల్ రోడ్ సెంటర్లో విద్యార్థులతో రాస్తారోకో నిర్వహించి




అనంతరం విద్యార్థులతో భారీ ప్రదర్శన చేసి ఆర్డీవోకి పెండింగులో ఉన్న ఫీజురియంబర్స్మెంట్ స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని మెమోరండం అందించారు.ఈ ధర్నాను ఉద్దేశించి పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి గుర్రం అజయ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న విద్యారంగ సమస్యలను పట్టించుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం తాత్సారం చేస్తోందని,దానిలో భాగంగానే గత మూడు సంవత్సరాలుగా విద్యార్థులకు రావలసిని ఫీజు రియంబర్స్మెంట్ ఉపకార వేతనాల బకాయిలను చెల్లించడం లేదని తెలిపారు.తక్షణమే రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న కోట్ల బకాయిలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే జూనియర్,డిగ్రీ కళాశాలలకు పక్కా భవనాలు నిర్మించాలని కోరారు.ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులకు వసతి గృహాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలన్నారు.లేని యెడల పిడిఎస్యు విద్యార్థి సంఘంగా విద్యార్థుల పక్షాన ఎంతటి త్యాగానికైనా సిద్దపడి ఉద్యమిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు డివిజన్ నాయకులు సందీప్, విజయ్, సుష్మంత్, బాలక్రిష్ణ, ఉష, లావణ్య, కావ్య, దిలీప్, శివాజీ, వివేక్,పవన్, నిఖిత తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## మహర్షి వాల్మికి ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

*దుగ్గొండి, అక్టోబర్ 17, ప్రభాతవార్త*
మహర్షి వాల్మిక ఆశయాలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కాళిదాస్ అన్నారు. మండలంలోని మహ్మదాపురం హైస్కూల్‌లో బుధవారం మహర్షి వాల్మికి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయుడు మన్నెం బాబు మాట్లాడుతూ మూల నారాయణ రచయిత గాయత్రి వరప్రసాదితుడు వ్యాకరణ చందస్సుకారుడు సర్వ ప్రజానికానికి మార్గ దర్శకుడు మహర్షి వాల్మికి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేందర్, రమేష్, రామదాసు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**NATIONAL SEEDS CORPORATION LIMITED**
(A Government of India Undertaking)
"An ISO 9001:2015 & ISO 14001:2015 Company"
REGIONAL OFFICE, 17-11,Tukaram Gate, Lalaguda,
Secunderabad-500017.(TG) PH: 040 -27731152, 27730635,
Mail ID- rm.secunderabad@indiaseeds.com

**NOTICE INVITING E-TENDER**

National Seeds Corporation Limited, Regional office, Secunderabad invite tenders through e-tendering for purchase of Green Gram IPM 2-14 and Paddy BPT 5204 & RNR 15048 Certified or Truthfully Labelled (TL) seeds from reputed seed producers / suppliers. Tender Document can be downloaded from **website https://indiaseeds.enivida.com from 18.10.2024, 13.00 hrs.** The Tender fee is Rs.1180 and for further details visits our website www.indiaseeds.com. Tenders without Tender Fee and EMD will be rejected. Last Date for submission of online tender is 01.11.2024 till 14.00 hrs. and the date of opening technical bid is 01.11.2024 at 14.30 hrs. If opening date happens to be holiday, the tender will be opened on next working day. If any changes will be placed only on NSC web-site.

**No. 1(23)/Mktg/NSC-HYD/2024-25/**
**Date: 17.10.2024**

**Regional Manager**
**National Seeds Corporation**
**Secunderabad**

## మచ్చాపూర్ కదిలిన ఎంసిపిఐ(యు) శ్రేణులు

నర్సంపేట,అక్టోబర్ 17, ప్రభాతవార్త

అసెంబ్లీ టైగర్ ఎంసిపిఐ(యు) వ్యవస్థాపకులు కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ 16వ వర్ధంతి పక్షోత్సవాల సందర్భంగా గురువారం మచ్చాపురం స్థూపం వద్ద జరిగే వర్ధంతి సందర్భంగా నర్సంపేట నుండి ఎంసిపిఐయు శ్రేణులు కదిలి వెళ్లారు.తొలుత నర్సంపేట అంగడి సెంటర్లోని ఓంకార్




విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఎంసిపిఐయు రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ మాట్లాడుతూ నైజాం రజాకార్లు,భూస్వామ్య శక్తుల ఆగడాలపై ఓంకార్ మడమ తిప్పని పోరాటం చేశారని భూస్వాముల భూములను పేద ప్రజలకు పంచడంలో ప్రముఖ పాత్ర పోషించారన్నారు.శ్రామిక వర్గ ఐక్య పోరాటాల బలోపేతానికి మార్క్సిజమే మార్గ దిశగ తరతరాలుగా అసమానతలతో అణిగి మనిగి ఉన్న భారత సమాజాన్ని అంబేద్కర్ ఆలోచన విధానంతో నిర్మూలించే దిశగా రాజకీయ ఆర్థిక సామాజిక సమానత్వాన్ని బహుజనులకు రాజ్యాధికారం కాంక్షిస్తూ జరిగేటువంటి ఓంకార్ గారి 16వ వర్ధంతి సభలను విజయవంతం చేస్తూ ఆయన ఆశయ సాధనకు పునరంకిత అవుతామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, ఏఐసిటియు జిల్లా అధ్యక్షుల ఎండి మాషూక్, డివిజన్ నాయకులు కర్నె సాంబయ్య, ఆకుల రాజేందర్, విమల, బెల్లంపల్లి భారతి, జయపద్మ, సాంబలక్ష్మి, సమ్మక్క, గణిపాక బిందు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కళా ఉత్సవ పోటీలు

చెన్నారావుపేట, అక్టోబర్ 17, ప్రభాతవార్త

మండల స్థాయి కళా ఉత్సవ పోటీలు మండలంలో ఝల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని హైస్కూల్ పాఠశాలల ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.పోటీలలో వోకల్ మ్యూజిక్, డాన్స్, విజువల్ ఆర్ట్స్, ఇన్స్ట్రుమెంతల్ మ్యూజిక్, ట్రేడిషానల్ స్టోరీ టెల్లింగ్ తదితర విభాగంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పోటీల కన్వీనర్ పాపమ్మ మాట్లాడుతూ ఈ పోటీల్లో విద్యార్థులను తప్పకుండా పాల్గొనే విధంగా



ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు.మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులు ఈనెల 18న వరంగల్‌లోని బిర్లా ఓపెన్ మైండ్స్ స్కూల్‌లో జరిగే జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనాలన్నారు.ఈ కార్యక్రమంలో ఝల్లి హైస్కూల్ ఇంచార్జి హెడ్మాస్టర్ పుల్లూరి జగన్మోహన్, కాంపెక్స్ హెచ్ఎంలు ఉపాధ్యాయులు బోయినపెల్లి ప్రభాకర రావు, తేజవత్ జయ, పోలేపల్లి రవి, అనుపమ, ఎర్ర రవీందర్, శశిధర్, సంతోష్ కుమార్, భిక్షపతి, తేజస్విని, పల్లవి, స్వప్న, రోజా, మాధవి, సరిత, శైలజ, శ్రీనివాస్, ఎంఆర్‌సి సిబ్బంది స్వప్న, అశోక్, సీఆర్పిలు సంపత్, స్వామి, బాలు, శిల్ప తదితరులు పాల్గొన్నారు.



## బావి చుట్టు ఉన్న చెట్ల తొలగింపు

చెన్నారావుపేట, అక్టోబర్ 17, ప్రభాతవార్త

చెన్నారావుపేట గ్రామ కొసవాడ సమీపంలోని పోచమ్మ ఆలయం వద్ద ఉన్నటువంటి రక్షిత మంచినీటి బావి చుట్టు ఉన్నటువంటి చెట్లను తొలగించారు. కొసవాడకు అరకొర సాగునీటి సరఫరా అంటూ వార్త దినపత్రికలో వచ్చిన కథనం నేపథ్యంలో గ్రామపంచాయతీ వెంటనే స్పందించింది. ఈ మేరకు పంచాయతీ కార్యదర్శి రంజిత్‌కుమార్ ఆధ్వర్యంలో హుటాహుటిన బావి వద్దకు చేరుకొని సిబ్బందితో నివారణ చర్యలు చేపట్టారు. బావిని అల్లుకుపోయిన



పిచ్చిమొక్కలను ముళ్ల కంపను తొలగించారు. అలాగే బావిలో ఉన్నటువంటి చెత్తాచెదారాన్ని శుభ్రం చేసి నీటిలో ఫ్లోరినేషన్ చేయించారు. అలాగే సాగునీటి సరఫరాకు ఉన్నటువంటి ఆటంకాలను గుర్తించి చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ గ్రామంలో నిరంతరం నీటి సరఫరా ఇవ్వడమే తమ లక్ష్యమన్నారు. ఎలాంటి చిన్న చిన్న ఆటంకాలు ఎదురైనా సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఇకపై ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు.

## విద్యార్థులకు షూస్ పంపిణి

చెన్నారావుపేట, అక్టోబర్ 17, ప్రభాతవార్త

మండలంలోని కోనాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు



గురువారం షూస్, సాక్స్ ఉచితంగా అందించారు. గ్రామానికి చెందిన ఎడ్ల నారాయణరెడ్డి కృషితో చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ముద్దసాని సత్యనారాయణరెడ్డి పాలకవర్గం సహాయంతో వచ్చిన షూస్ సాక్సులను విద్యార్థులకు అందించారు. అనంతరం పలువురు మాట్లాడారు. కాగా సహకరించిన ఎడ్ల నారాయణరెడ్డిని స్థానికులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రవీందర్, స్థానికులు బానాపురం రాజేందర్‌రెడ్డి, కల్లెపు రవి, ఎడ్ల మధుసూదన్‌రెడ్డి, చిలువేరు చిరంజీవి, రమేష్, నాగనబోయిన నాగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై దాడులు

**-610కేజిల నల్లబెల్లం, 5840లీటర్ల బెల్లం పానకం ధ్వంసం**

**-338లీటర్ల సారాయి స్వాదీనం, 33మందిపై కేసులు నమోదు**

**-జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్**

మహబూబాబాద్,అక్టోబర్17,ప్రభాతవార్త:

జిల్లావ్యాప్తంగా గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించినట్లు జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్ గురువారం తెలిపారు. జిల్లావ్యాప్తంగా 610కేజిల నల్లబెల్లం, 5840లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు. 338లీటర్ల నాటు సారాయిని స్వాదీనం చేసుకొని 33కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. పోలీస్ అధికారులు జిల్లాలోని అన్ని మండలాల్లో తెల్లవారుజాము నుండే గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించి గుడుంబా సేవించడం వల్ల జరిగే నష్టాల గురించి గ్రామస్థులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఎవరైనా అక్రమంగా గుడుంబా తయారు చేసినట్లైతే వారిపై బైండోవర్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. యువత గుడుంబా రక్కసి వలలో చిక్కకుండా ఉపాధి మార్గాలవైపు అన్వేషణ సాగించాలని సూచించారు. ఈ దాడుల్లో డిఎస్పిలు, సిఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది కలిపి 155మంది పాల్గొన్నట్లు తెలిపారు. గుడుంబా దాడుల అనంతరం గ్రామస్థులకు గుడుంబా వల్ల కలిగే నష్టాలను వివరించారు. అదేవిధంగా నూతన చట్టాలు, సైబర్ నేరాలు, ఆన్‌లైన్, ఆర్థిక మోసాలు, బాల్యవివాహాలు, లైంగిక దాడులకు సంబందించి అమలు చేసే కఠినమైన శిక్షల గురించి అవగాహన కల్పించారు.





# కాటారం వార్త

**కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం**

## ప్రతి పథకం అర్హులైన నిరుపేదలకు అందాలి...

### జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

ప్రతి పథకం నిరుపేదలైన అర్హులకుప అందేలా కృషి చేయాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామ్ చందర్ అన్నారు. గురువారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే లతో కలిసి అన్ని శాఖల అధికారులతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు, రూల్ ఆఫ్ రిజర్వేషన్లు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పథకాల అమలులో నిర్లక్ష్యం జరిగితే అధికారులపై డిసిప్లినరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. భూమి లేని నిరుపేదలకు భూమి ఇవ్వాలని అక్రమాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని ఏమాత్రం సహించేది లేదని హెచ్చరించారు. రుణాలు పొందిన లబ్ధిదారులకు ఆర్థికభారం ఆవుతుందని ఆయన తెలిపారు. సకాలంలో సబ్సిడీ జమ కాకపోవడం వల్ల సిబిల్ స్కోర్ తగ్గిపోయి లబ్ధిదారులకు బ్యాంకర్లు రుణాలు ఇవ్వడం లేదని తెలపారు. ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ స్కీమ్ ఎక్కువ మంది లబ్ధిదారులు వినియోగించుకునే విధంగా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఈ పథకం వల్ల పేదల కుటుంబాలకు మేలు జరుగుతుందని అన్నారు. కోపరేటివ్ లేబర్ సొసైటీలు ఐదు ఉండగా ఒకటి ఎస్సి, ఒకటి ఎస్టికి ఉన్నదని, ఎలాంటి కొలెట్రాల్ సెక్యూరిటి లేకుండా ఎస్సీలకు బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలని ఆయన తెలిపారు. బ్యాంకు రుణాలు మంజూరు చేసేందుకు అన్ని బ్యాంకుల కంట్రోలర్లు చర్యలు తీసుకోవాలని ఎల్డిఎంను ఆదేశించారు. ఇండస్ట్రియల్ పార్కులో స్థల కేటాయింపులో ఎస్సీలకు రోస్టర్ పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని పరిశ్రమల శాఖ జిఎంను ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాలకు పేద కుటుంబాలకు చెందిన చిన్నారులు ఉంటారని వారందరికి పోషకాలతో కూడిన ఆహారం అందించాలని తెలిపారు. అంగనన వాడి కేంద్రాల సేవలను నిరంతర పర్యవేక్షణ చేయాలని సంక్షేమ అదికారిని ఆదేశించారు. ప్రధానమంత్రి ఆవాస యోజన పథకంలో ఇల్లు లేని నిరుపేద ఎస్సీలకు ఇండ్లు మంజూరు చేయాలని, ఆరుబయట మల విసర్జన చేయడం సామాజిక నేరమని ప్రతి కుటుంబం వ్యక్తిగత మరుగుదొడ్డి వినియోగించాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసుల్లో తక్షణమే ఎస్ఐఆర్ నమోదు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. విచారణ పేరుతో కాలయాపన చేయొద్దని ఆయన తెలిపారు. ఎస్సీ ఎస్టీ కేసుల్లో ఎఫ్ఐఆర్ నమోదులో ఎలాంటి విచారణ లేకుండా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వాల నుండి వేతనాలు తీసుకుంటున్నామని ప్రజలకు సేవలందించాలని ఆయన ఉద్యోగులకు సూచించారు. దేశం మొత్తం పర్యటిస్తూ సమీక్షలు నిర్వహిస్తున్నామని, విధుల నిర్వహణ సక్రమంగా చేయకపోతే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ఎస్సీ కమిషన్ డిసిప్లీనరి చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అన్ని శాఖల్లో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలు అమలుతీరును సమీక్షించిన ఆయన జిల్లా కలెక్టర్‌ను, ఎస్పి అధికారులను అభినందించారు. ఈ సమీక్ష సమావేశంలో జాతీయ ఎస్సి కమిషన్ సంచాలకులు డా సునీల్ కుమార్ బాబు, రీసెర్చ్ అధికారి వరప్రసాద్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఎస్సి అభివృద్ధి అధికారి సునీత, ఆర్డిఓ మంగిలాల్ అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి మండల పరిధిలో ఒక ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలి

-హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**ప్రభాతవార్త- సుబేదారి:** జిల్లాలోని ప్రతి మండలం పరిధిలో ఒక ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల కమిటీ సభ్యులు, ఏపీఎంలు, సీపీఐలు, వీవోఏలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు నిర్వహణకు సంబంధించిన వివరాలను ధాన్యం కొనుగోలు కేంద్రాల కమిటీ సభ్యులు, ఏపీఎంలు, వీవోఏలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ డేటా ఎంట్రీ పక్కాగా చేయాలన్నారు. ప్రతి రోజు ఆన్లైన్లో తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. ప్రతి రైతుకు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలన్నారు. సన్న, దొడ్డు రకాల ధాన్యం వివరాలను కరెక్ట్ నమోదు చేయాలన్నారు. ఒక వేళ ఒకదానికి బదులుగా మరొకటి నమోదు చేస్తే బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాఫీగా సాగేటట్టు చూసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఏపీఎంలు పాటించాల్సిన విధి విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో నాగపద్మజ, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఉమారాణి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రవీందర్‌సింగ్, పౌరసరఫరాల మేనేజర్ మహేందర్, జిల్లా మార్కెటింగ్ అధికారి అనురాధ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ధృవీకరణ ప్రక్రియలో వేగం పెంచాలి



-హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య

**ప్రభాతవార్త- సుబేదారి:** హనుమకొండ జిల్లా పరిధిలో చేపట్టిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ధృవీకరణ ప్రక్రియలో ఏర్పాటు చేసిన అధికారుల బృందాలు వేగవంతంగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కుడా పరిధిలోని వివిధ అభివృద్ధి పనులపై గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి రెవెన్యూ మున్సిపల్, కుడా, టౌన్ ప్లానింగ్, ఇతర శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ధృవీకరణ ప్రక్రియ కుడా ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనుల పురుగతిపై ఆయా శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఎక్కడైతే చెరువులు, కుంటలు ఉన్నవోట్లా రెవిన్యూ, సాగునీటి పారుదల శాఖల అధికారులు కూడా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్షేత్రస్థాయి ధృవీకరణ ప్రక్రియలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో కూడా ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన అంశాలలో డీపీవో చర్యలు చేపట్టాలన్నారు. విస్తీర్ణం ప్రకారం చెరువులు, కుంటలకు సంబంధించిన భూములకు హద్దులను ఏర్పాటు చేయాలని సాగునీటిపారుదల శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కుడా ఆధ్వర్యంలో ఎల్కతుర్తి మండల కేంద్రంలో చేపట్టనున్న జంక్షన్, సుందీకరణ పనులకు సంబంధించిన వివిధ అంశాలను కుడా ఆర్టీసి అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, కుడా పీవో అజిత్‌రెడ్డి, డీపీవో లక్ష్మీరమాకాంత్, ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ధృవీకరణ నోడల్ అధికారి శంకర్‌కుమార్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ ఇంచార్జి సీపీవో రవీందర్, రాడెకర్, ఈఈ రాజయ్య, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అమరజీవి మద్దికాయల ఓంకార్ 16వ వర్ధంతి

-మతోన్మాద దోపిడి విధానాలకు ప్రత్యామ్నాయం మార్క్సిజం, అంబేద్కర్ ఆలోచన విధానమే

-వర్గ సామాజిక ఐక్యతను నికరంగా నిలబడి పోరాడేది ఎంసిపిఐ(యు)

-కేయూ ప్రొఫెసర్ మార్క శంకర్‌నారాయణ



**ప్రభాతవార్త- బాలసముద్రం:** దేశంలో పెట్రేగిపోతున్న మతోన్మాద దోపిడి విధానాలకు ప్రత్యామ్నాయం మార్క్సిజం అంబేద్కర్ ఆలోచన విధానమే ఏకైక ప్రయత్యామ్నాయమని అందుకోసం నికరంగా నిలబడి ముందుకు సాగుతున్న పార్టీ ఎంసిపిఐ(యు) మాత్రమేనని లాల్‌నీల్ మైత్రి ఆర్గనైజర్, రిటైర్డ్ ప్రొఫెసర్ మార్క శంకర్‌నారాయణ అన్నారు. గురువారం ఎంసిపిఐ(యు) వ్యవస్థాపకులు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు అసెంబ్లీ టైగర్ అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ 16వ వర్ధంతి సందర్భంగా మచ్చాపురం గ్రామంలో 125 ఫీట్ల స్థూపం వద్ద వర్తమాన రాజకీయాలు, మార్క్సిజం అంబేద్కర్ ఆలోచన విధానం అంశాలపై పార్టీ డివిజన్ కార్యదర్శి మంద రవి అధ్యక్షతన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా అమరజీవి మద్దికాయల ఓంకార్ స్థూపం వద్ద విగ్రహానికి పూలమాల వేసి నినాదాలు చేస్తూ ఘనంగా నివాళ్లర్పించారు. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన మార్క శంకర్‌నారాయణ మాట్లాడుతూ భారత రాజ్యాంగ ప్రజాస్వామ్యం ప్రమాదపు అంచుల్లో ఉన్నదని ఒకే దేశం ఒకే ఎన్నిక ఒకే మతం అంటూ భిన్నత్వంలో ఏకత్వాన్ని లౌకిక విలువలను మంటగలుపుతున్నారని రాజ్యాంగంలో సామాజిక తగరతులకు అంబేద్కర్ కల్పించిన హక్కులను అమలు చేయకుండానే అడ్డుకుంటున్నారని అంబేద్కర్ ఆలోచన విధానాలను మంట కలుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మార్క్సిజం దోపిడిని వ్యతిరేకిస్తే అంబేద్కర్ ఆలోచన విధానం సామాజిక అణిచివేతను దిక్కరించిందని ఇలాంటి పరిస్థితుల్లో సామాజిక ఆర్థిక శ్రమ దోపిడిని అరికట్టి దేశ ప్రజల మధ్య ఎలాంటి వైషమ్యాలు లేని భారత సమాజం కోసం మార్క్సిజాన్ని అంబేద్కర్ ఆలోచన విధానం జోడెద్దుల్లాగా అమలు కావడానికి పూనుకోవాలని అందుకు అడుగా ఉన్న మనువాద కార్పొరేట్ అనుకూల పాలకులకు వ్యతిరేకంగా వర్గ సామాజిక ఐక్యతతో పోరాటాలను ఉధృతం చేయాలని అందుకు అమజరీవి మద్దికాయల ఓంకార్‌ని స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదెగోని రవి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్, గోనె కుమారస్వామి, పెద్దారపు రమేష్, వస్కుల మట్టయ్య, కుంభం సుకన్య, ఎన్‌రెడ్డి, హంసారెడ్డి, తుకారంనాయక్, అమరజీవి ఓంకార్ సోదరి మొగిళి నిర్మల మేనల్లుడు మొగిళి శ్రీనివాసరావు, మార్క్స్ పూలే అధ్యాయన వేదిక బాధ్యులు కేడల ప్రసాద్, రాష్ట్ర కమిటీ సభ్యులు నర్ర ప్రతాప్, వంగల రాగసుధ, తాండ్ర కళావతి, కుసుంబ బాబురావు, కన్నం వెంకన్న, గుండెబోయిన చంద్రయ్య, నీల రవి, కనకం సంధ్య, మాస్ సావిత్రి, గద్దం నాగార్జున, పల్లె మురళి, ఉమ్మడి జిల్లా నాయకులు సుంచ జగదీశ్వర్, ఎండి.రాజాసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో మూడురోజులపాటు వాకర్స్‌కు అనుమతిలేదు

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 17 ప్రభాతవార్త :** ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో 19నుంచి 21వరకు మూడురోజుల పాటు అంతర్ కళాశాలల క్రీడాపోటీలు నిర్వహించనున్న దృష్ట్యా శనివారంనుంచి సోమవారం వాకర్లు ఎవరూ గ్రౌండ్‌కు రావద్దని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.జ్యోతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడా మైదానంలో పోటీల నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతాయని, వాకర్లు మైదానికి రాకూడదని, ఇందుకు వాకర్స్ సహకరించాలని ఆమె కోరారు.




## రేపటి నుంచి ఆర్ట్స్ కళాశాలలో అంతర్ కళాశాలల క్రీడాపోటీలు

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 17 ప్రభాతవార్త :** యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఈనెల 19నుంచి 21వరకు 2024-25విద్యా సంవత్సరం అంతర్‌కళాశాలల పురుషుల రెండవ విడత క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.సుంకరి జ్యోతి తెలిపారు. ఈ పోటీలు కేయూ విశ్వవిద్యాలయం పరిధిలోని ఖమ్మం, ఆదిలాబాద్, వరంగల్ పరిధిలోని డిగ్రీ ఇంజనీరింగ్ కళాశాలలో చదివే విద్యార్థులు సుమారు 800మంది పాల్గొంటారని, పోటీల నిర్వహణకు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని,క్రీడాలలో పాల్గొనే విద్యార్థులకు ఆర్ట్స్ కళాశాలలో పీజీ కళాశాలలో ఏంబీఏ విభాగాలలో వసతి ఏర్పాట్లు చేశామని ప్రిన్సిపాల్ జ్యోతి వివరించారు. ఈ పోటీలలో బాల్‌బ్యాడ్మెంటన్‌లో 12టీములు, క్రాస్ కంట్రీ, హ్యాండ్‌బాల్‌లో 14టీములు, కబడ్డీలో 29టీములు, కోకోలో 17టీంలు, సాఫ్ట్‌బాల్‌లో 11టీంలు పాల్గొంటున్నట్లు తెలిపారు. క్రీడాపోటీలు ప్రారంభ సమావేశానికి ముఖ్య అతిథిగా కేయూ ఇన్‌చార్జి ఉపకులపతి బుర్ర వెంకటేశం గౌడ్ ప్రత్యేక ఆహ్వానితులుగా హన్మకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య మల్లారెడ్డి, వెంకయ్య ప్రత్యేక ఆహ్వానితులుగా అర్జున్ అవార్డు గ్రహీత నాగపురి రమేష్, ఒలంపిక్ కాశ్యమెడల్ విజేత దీప్తి పాల్గొంటారని తెలిపారు. క్రీడా పోటీల ప్రారంభ కార్యక్రమానికి ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.సుంకర జ్యోతి అధ్యక్షత వహిస్తారని తెలిపారు. సమావేశంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పుల్ల రమేష్, ఆర్ట్స్ కళాశాల క్రీడా విభాగం అధ్యాపకుడు డా.భాస్కర్, ఆర్ట్స్ కళాశాల పబ్లిక్‌రిలేషన్ ఆఫీసర్ డా.ఆర్ ఆదిరెడ్డి పాల్గొన్నారు.

## కొమరం భీం పోరాట స్ఫూర్తితో హక్కులు సాధించుకోవాలి

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 17 ప్రభాతవార్త :**



కేయూ ఆదివాసీ విద్యార్థుల ఆధ్వర్యంలో యూనివర్సిటీ మొదటి గేట్ వద్ద కొమరం భీం 84వ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమానికి ప్రొ.ఈసం నారాయణ ముఖ్య అతిథిగా హాజరై నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జల్ జంగిల్ జమీన్ నినాదంతో ఆదివాసీల హక్కులకోసం పోరాడి 1940లో జోడేన్‌ఘాట్ గుట్టలలో నిజాం సైన్యంతో విరోచితంగా పోరాడి అమరుదయ్యారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆదివాసుల వెనుకబాటుపై కమిషన్‌వేసి విద్య, అభివృద్ధిలో ప్రత్యేక నిధులు కేటాయించి మైదాన ప్రాంత ప్రజలతో పోటీపడే విధంగా చేయాలని కోరారు. కార్యక్రమంలో సాయి, అనిల్ పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

**తరిగొప్పుల, అక్టోబరు 17 ప్రభాతవార్త :**



మండలంలోని అబ్దుల్ నాగారం గ్రామపరిధిలో పోలీసిబ్బంది పెట్రోలింగ్ చేపడుతుండగా అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లు గురువారం పట్టుబడినట్లు ఎస్ఐ అయ్యల శ్వేత తెలిపారు. ట్రాక్టర్లను సీజ్‌చేసి ట్రాక్టర్ యజమానులు మోటె శ్రీనివాస్, లింగంపల్లి, మేకలరాజు లింగంపల్లి, ట్రాక్టర్‌డ్రైవర్లు గుణేల విష్ణువర్దన్, లింగంపల్లి, మాలోతు సందీప్, పంచంగల బండ శివారు లింగంపల్లిలపై కేసునమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

# బాలలకు స్నేహపూర్వక వాతావరణం ఏర్పాటు చేయాలి

### మండల స్పెషలాఫీసర్ కొంరయ్య



**ములుగు, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** జిల్లా బాలల విభాగం మరియు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ఆధ్వర్యంలో బాలల హక్కుల పరిరక్షణ కోసం, మండల స్థాయి బాలల పరిరక్షణ కమిటీని స్థానిక ఎంపీడీఓ కార్యాలయం లో ఎంపీడీఓ రామకృష్ణ అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల స్పెషలాఫీసర్ కొంరయ్య హాజరై మాట్లాడుతూ బాలలకి స్నేహపూర్వక వాతావరణాన్ని ఏర్పరచడం మనందరి బాధ్యత అని, బాలల అందరికీ బంగారు భవిష్యత్తు ను అందించడం, స్నేహపూర్వకమైన స్వేచ్ఛాయుతమైన వాతావరణాన్ని కల్పించడం అందరి ప్రాథమిక బాధ్యతని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ములుగు మండల స్థాయి బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేసుకొని అందరూ అధికారుల సమన్వయంతో మండలంలో అన్నీ గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీల ను మరియు మండల స్థాయి బాలల పరిరక్షణ కోసం ప్రత్యేక ప్రణాళికా ఏర్పాటు చేసుకొని బాలల హక్కులను సంపూర్ణంగా పరిరక్షిద్దామని అన్నారు. మండల తహసీల్దార్ విజయ భాస్కర్ మాట్లాడుతూ పిల్లల సమస్యలపైన అందరికీ అవగాహన కలిగి ఉండాలని, పిల్లల హక్కుల పరిరక్షణ కోసం మండల స్థాయిలో కమిటీ ఏర్పాటు చేయడం చాలా సంతోషించదగిన విషయం అన్నారు. కమిటీలో మరియు ప్రతి మండల సమావేశంలో పిల్లలకు సంబంధించిన సమస్యల గురించి చర్చించుకోవాలని, అలాగే క్షేత్ర స్థాయిలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 / 112 పట్ల విస్తృత ప్రచారం కలిగేలా చూడాలని ఆయన తెలియజేశారు. అనంతరం జిల్లా బాలల పరిరక్షన అధికారి ఓంకార్ మాట్లాడుతూ, జిల్లా లో అందిస్తున్న సేవలకు సంబంధించి వివరించారు. బాలలు మనకు ఎంతో అమూల్యమైన వారసత్వ సంపద అని, వారి హక్కులు ఉల్లంఘనకు గురికాకుండా చూడాల్సి న బాధ్యత ప్రజాప్రతినిధులు, అధికారులపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బాలల పరిరక్షణ కమిటీ 15 మంది సభ్యులు, ఎంపీడీఓ రామక్రిష్ణ, ఎస్సై రామక్రిష్ణ, ఎంఓ ప్రేమ్ సింగ్, ఎంఈఓ శ్రీనివాస్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్, చైల్డ్ హెల్ప్‌లైన్ కో ఆర్డినేటర్ మరియు సోషల్ వర్కర్ జ్యోతి సిహెచ్‌ఎల్ సూపర్ వైజర్ విక్రం, గీత తదితరులు పాల్గొన్నారు.

---

# రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడిగా బాదం ప్రవీణ్ ఎన్నిక

### ప్రధాన కార్యదర్శిగా గురిజాల సహోదర్ రెడ్డి
### గౌరవ అధ్యక్షుడి పల్లెపాటి సమ్మిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడిగా కాసిడి సుదర్శన్ రెడ్డి ఎన్నిక






**ములుగు, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా నూతన అధ్యక్షుడిగా అబ్బాపూర్ గ్రామానికి చెందిన బాదం ప్రవీణ్ ఎన్నికయ్యారు. ములుగు జిల్లా కేంద్రంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన ఎన్నికల్లో గౌరవ అధ్యక్షుడిగా పల్లెపాటి సమ్మిరెడ్డి, జిల్లా అధ్యక్షుడిగా బాదం ప్రవీణ్, ప్రధాన కార్యదర్శిగా గురిజాల సహోదర్ రెడ్డి, జిల్లా కోశాధికారిగా ఎలగందుల మోహన్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గా కొమురవెల్లి హరినాథ్, జిల్లా ఉపాధ్యక్షుడిగా కాసిడి సుదర్శన్ రెడ్డి, అక్కల రఘోత్తం, జిల్లా సంయుక్త కార్యదర్శులుగా డ్యాగల భద్రయ్య, విఎన్ రెడ్డి, జిల్లా ఈసీ సభ్యులుగా లక్ష్మీనారాయణ, వేలెందర్ తో పాటు శాశ్వత ఆహ్వానితులుగా అనిల్ కుమార్, శ్రవణ్ కుమార్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో తనను అధ్యక్షులుగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అసోసియేషన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. జిల్లాలోని మిల్లర్స్‌కు ఎలాంటి సమస్య వచ్చిన వారి సంక్షేమానికి ఎల్లవేళల అందుబాటులో ఉండి సమస్య పరిష్కారానికి పాటుపడుతానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

---

# నిర్లక్ష్యం నీడలో బేకరి యజమాని నిర్వాకం

### మణికంఠ బేకరీలో బూజుపట్టిన ఆహారం
### రోగాల బారిన పడుతున్న పిల్లలు,పెద్దలు
### ప్రజారోగ్యం పట్టించుకోని బేకరి నిర్వాహకులు
### కలుషిత ఆహారం విక్రయించే షాపులపై దాడులు చేయని ములుగు జిల్లా ఫుడ్ అధికారులు



*వెంకటాపూర్, అక్టోబర్ 17, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో ఉన్న మణికంఠ బేకరిలో బూజు పట్టిన ఆహార పదార్థాలు విక్రయిస్తున్నారు. కలుషితం, ఫంగస్ సోకిన ఆహార పదార్థాలు తినడం వలన పిల్లలు, పెద్దలు రోగాల బారిన పడుతున్నారు. బేకరి నిర్వాహకులు ఆహార పదార్థాలు విక్రయించే సమయంలో అవి శిలీంద్రాల బారిన పడకుండా చూసుకోవాల్సి ఉండగా, అవేమి పట్టించుకోకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్థులు తెలిపారు. ఇటీవల గ్రామంలో ఓ యువకుడు అదే షాపులో ఎగ్ పప్ కొనుగోలు చేసి ఇంటికి వెళ్లి తమ పిల్లలకు తినిపిద్దామని చూడగా అందులోని ఎగ్ తో పాటు, మిగతా పదార్థాం బూజు పట్టి ఉంది. ఇదేమని షాపు నిర్వాహకుడిని ఫోన్‌లో ప్రశ్నించగా సరిగా స్పందించనట్లు తెలిసింది. ఇలాంటి సంఘటనలు షాపులో ఎన్నోసార్లు జరిగాయని సదరు బాధితుడు ప్రభాతవార్తకు తెలిపారు. అయితే గ్రామంలో బేకరి షాపు పెట్టి సుమారు ఏడాది కాలం కావస్తుండగా, ఆ షాపులో ఎగ్ పప్, కర్రీ పప్, కేక్, దిల్ ఫసంద్, బర్త్ డే కేక్‌లు, బ్రేడ్‌లతో పాటు తదితర బేకరి పుడ్స్ విక్రయిస్తున్నారు. లక్ష్మీదేవిపేట గ్రామంతో పాటు దాని చుట్టూ ఉన్న గ్రామాలకు చెందిన ప్రజలు ఈ షాపులో తినే పదార్థాలు, బర్త్ డే కేక్‌లు విక్రయిస్తారు. అయితే షాపు యజమాని తన షాపులో అమ్మే పదార్థాలు చాలా రోజులుగా నిలువ ఉంచడంతో అవి బూజు ఎండంతగా చెడిపోతున్నాయి. అలాంటి వాటిని ఎప్పటికప్పుడు పరిశీలించి




తొలగించాల్సి ఉండగా, షాపు నిర్వాహకులు అవేమి పట్టకుండా లాభాపేక్షతో ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. ఇలాంటి షాపులపై దాడులు చేసి నియంత్రించాల్సి న ఫుడ్ క్వాలిటీ (ఫుడ్ ఇన్స్‌పెక్టర్) అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. ఈ సమాచారాన్ని సదరు అధికారులకు తెలియజేద్దామని, గ్రామం నుండి ఒకరు ఎన్నిసార్లు ఫోన్ చేసినా కనీసం ఫోన్ ఎత్తకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి ఇలాంటి షాపులపై దాడులు చేసి, ప్రజల ఆరోగ్యానికి హాని కాలుగకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు తెలుపుతున్నారు.

---




# విధుల్లో చేరిన టీచర్‌ను సన్మానించిన మాజీ సర్పంచ్

### విద్యార్థులకు అభ్యున్నతికి పాటుపడాలి



**వెంకటాపూర్, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలో ఇటీవల డీఎస్సీలో 24 ర్యాంకు సాధించిన తిమ్మాపురం సోనాలిని బధవారం విధుల్లో చేరింది. విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ గట్టు కుమార స్వామి పాఠశాలకు వచ్చి ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించారు. నూతనంగా విధుల్లో చేరిన ఆమెకు శుభాకాంక్షలు తెలిపి, విద్యార్థులకు నాణ్యమైన బోధన చేసి వారిని ఉత్తములుగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పరిరక్షణ కమిటీ చైర్మన్ కారుపోతుల యాదగిరి, సభ్యులు చిర్ర వీరస్వామి, గ్రామ పెద్దలు ధరంసింగ్, అంబేద్కర్ వాది కొత్తపల్లి ఆనందం, ప్రధానోపాధ్యాయులు సూత్రాల రవి, ఉపాధ్యాయులు పెండ్యాల సలేంద్రం, సాంబయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది పాలకుర్తి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా బానోతు రవిచందర్

### హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ ములుగు పట్టణ అధ్యక్షులు చింతనిప్పుల బిక్షపతి
### కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రవికుమార్
### యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కట్టెకోళ్ల వెంకటేశ్
### వెంకటాపూర్ మండల అధ్యక్షులు సూర్యనారాయణ

**ములుగు, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా ములుగు మండలంలోని జీవంతరావు పల్లె గ్రామానికి చెందిన బానోతు రవిచందర్‌ను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ లో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షునిగా ఉంటూ పార్టీ బలోపేతానికి పాటుపడ్డాడు. అసెంబ్లీ ఎన్నికలో ఎమ్మెల్యే అభ్యర్థి డా. సీతక్క గెలుపు కోసం కృషి చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఆయన చేసిన సేవలను గుర్తించిన మంత్రి సీతక్క ఆధ్వర్యంలో ఆయనకు ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవిని రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది. ఈ సందర్భంగా బానోతు రవిచందర్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవి వచ్చేలా కృషి చేసిన మంత్రి సీతక్క తో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలకు, ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కాగా బానోతు రవి చందర్ నియామకం పట్ల ములుగు పట్టణ అధ్యక్షులు చింతనిప్పుల బిక్షపతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి యాసం రవికుమార్, యూత్ కాంగ్రెస్ వెంకటాపూర్ మండల అధ్యక్షులు కట్టెకోళ్ల వెంకటేశ్, కాంగ్రెస్ పార్టీ వెంకటాపూర్ మండల అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ, ఎన్‌ఎస్‌యుఐ ములుగు జిల్లా అధ్యక్షులు మామిడిశెట్టి కోటిలు హర్షం వ్యక్తం చేశారు.

# నీటి కాలువకు మోటర్లు పెట్టవద్దు

*గోవిందరావుపేట, ప్రభాతవార్త :*

గోవిందరావుపేట మండలంలో గురువారం లక్నవరం చెరువు ఆయకట్టు పరిధిలోని ఉన్న శ్రీరాంపతి కాలువ గండ్లు పూడ్చి నీటిని విడుదల చేశామని డిఈ శ్రీనివాసరావు తెలిపారు. రాంనగర్, ఎల్బీనగర్, దుంపెల్లి గూడెం, బాలాజీ నగర్, చంద్రగూడెం గ్రామాలలో శ్రీరాంపతి కాలువ అక్రమంగా మోటార్ల ద్వారా నీటిని తరలిస్తున్న సాగుదారులు తమ మోటార్లను తీసివేయాలని, మోటర్లు తీయని యడల, అక్రమంగా కాస్తు చేస్తున్న రైతుల మోటార్లను తీసుక వెళ్తామని కేసులు పెడతామని డిఈ శ్రీనివాసరావు హెచ్చరించారు.

# పేదలకు పెద్ద పీఠ వేసిన ఉపాధి పనులు...?

**కాటాపురం క్లస్టర్‌లో ఈ పనులు కూలీల ఉపాధికి దోహదం**
**పేదల ఇళ్లలో వెలుగులు నింపుతున్న ఉపాధి పనులు**
**కుంటలు, చెరువుల్లో పూడికలు, కాలువల్లో మరమ్మతులు**
**వేలాది కుటుంబాల్లో ఉపాధి వెలుగులు నింపిన వైనం**
**ఎన్ఆర్ఈజీఎస్‌లో ఇంటిల్లిపాదికి ఉపాధి**



**తాడ్వాయి,అక్టోబర్ 17, ప్రభాతవార్త:** పేదలకు ఉపాధి కల్పించేందుకు చేపట్టిన 100 రోజుల పనులు జిల్లాకే తలమాణికంగా మారాయి. అంతే కాకుండా పేదలకు పెద్ద పీఠ వేశాయని అందరూ అంటున్నారు. కాటాపురం క్లస్టర్‌లో అన్ని గ్రామ పంచాయతీల్లో ఈ పనులు సీజన్‌లవారిగా చేస్తున్నారు. మిగతా గ్రామ పంచాయతీల్లో కూడా రోడ్ల నిర్మాణం చేపట్టారు. ఒక్కొక్క గ్రామ పంచాయతీలో పనులను బట్టి ప్రతి ఇంటిలో అందరికీ పనులు కల్పించారు. 100 రోజులను ప్రతి కూలి 100 రోజులు చేసే విధంగా అధికారులు అవగాహన కల్పించారు. ఈ పనులు ఈ ఏరియాలో బాగా దోహదపడుతున్నాయి. ప్రతి ఇంటిలో ఈ పనులు సిరులు కురిపిస్తున్నాయి. కాటాపురం క్లస్టర్‌లో అన్ని విధాల పనులు బాగా చేయించారు. పనుల విషయంలో మనమందరం ముందంజలో ఉండి కుంటలు, చెరువులు, చాలా సంవత్సరాల కాలంగా ఎలాంటి పూడికలు చేపట్టలేదు. వాగుల ద్వారా చెరువుల్లోకి వచ్చిన నీరంతా వృధాగా పోయేవి. ఎంపిడివో ఈ విషయాన్ని గ్రహించి ఈజీఎస్ అధికారులు, సిబ్బందితో కుంటలు, చెరువలో పూడికలు చేపట్టారు. ప్రతి గ్రామంలో 100 మంది నుండి 300 మంది వరకు కూలీలు పనులకు వెళ్తారు. ఖాళీగా ఉండకుండా పనులు చేస్తున్న రోజులన్నీ వినియోగించుకొని వచ్చిన డబ్బును కూడబెట్టి వారి వారి ఆర్థిక సమస్యలు పరిష్కరించుకుంటున్నారు. కాలువల ద్వారా పంటలకు సాగునీరు పోతుంది. రైతుల కళ్లలో ఆనందం కనిపిస్తుంది. ఈ క్లస్టర్‌లో మూడు పూడిక పనులు చేయించారు. వేలాది కుటుంబాలకు ఈ పనులు చాలా దోహదపడ్డాయి. ఆ డబ్బులు వ్యవసాయ పెట్టుబడులకు దోహదపడుతున్నాయి.

ఏటూరునాగారం వార్త

## ఆర్టిజన్‌గా కన్వర్షన్ ఇవ్వాలి

**-సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్**



**ప్రభాతవార్త- బాలసముద్రం:** గురువారం మధ్యాహ్నం హనుమకొండలోని పబ్లిక్ గార్డెన్ నుండి భారీ ప్రదర్శనతో అంబేద్కర్ చౌరస్తా మీదుగా ఎన్పిడిసిఎల్ సీఎండి ఆఫీసు నందు వందల మంది కార్మికులు చేరుకొని మూడు గంటల పాటు ధర్నా చేశారు. ఆర్టిజన్‌గా కన్వర్షన్ మూడు గంటల పాటు ధర్నా చేశారు. ఆర్టిజన్‌గా కన్వర్షన్ ఇవ్వాలని అర్హతలను బట్టి జెఎల్ఎంఏఈ సబార్డినేట్‌గా ప్రమోషన్స్ కల్పించాలని ఆర్టిజన్ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని జేఏసీ జిందాబాద్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం సీఎండి వరుణ్‌రెడ్డికి ఐఏఎస్ వినతిపత్రాన్ని చర్చించడం జరిగింది. సీయండి వరుణ్‌రెడ్డికి ఐఏఎస్ వినతిపత్రాన్ని చర్చించడం జరిగిందని సీయండి మాట్లాడుతూ ప్రభుత్వంతో సంబంధం ఉంది గనుక ఫైల్ ప్రాసెస్లో పంపిస్తాను నేను డిమాండ్ న్యాయం ఉంది. దీని పట్ల సానుకూలంగా ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కే. ఈశ్వరరావు, కన్వీనర్ ఎంఏ వజీర్, సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, కో కన్వీనర్ జి.నాగరాజు, అరవింద్, కో చైర్మన్ బి. శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ ఫ్రూట్ 'సీతాఫలం'కు భలే గిరాకీ

**-అధిక ప్రయోజనాలు కలిగి ఉండటమే**
**-విటమిన్ ఏ,సి, క్యాల్షియం అధికంగా ఉండటం**
**-శరీర దారుఢ్యానికి కీలకంగా సీతాఫలం**





**ప్రభాతవార్త- సుబేదారి:** హనుమకొండలోని పబ్లిక్ గార్డెన్ పరిసర ప్రాంతాల్లో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వ్యాపారస్తుల వద్ద వినియోగదారులు అధిక సంఖ్యలో విక్రయిస్తున్నారు. కారణం ఈ సీతాఫలంలో విటమిన్ ఏసీ, క్యాల్షియం, బీటా కెరోటిన్ వంటి పోషక విలువలు కలిగి ఉండటం ఈ సీతాఫలం అక్టోబర్ మాసంలో ఎక్కువగా లభిస్తాయి. దీనిలో యాంటి ఆక్సిడెంట్లు అధికంగా ఉండి ఒత్తిడిని తగ్గించి శరీరంలో ఎముకలను దృఢంగా చేయడంలో ముందుంటాయి. దీనంలో ఫైబర్ పుష్కలంగా ఉండటం వల్ల జీర్ణ క్రియ మెరుగుపడి ఆహారం సులభంగా జీర్ణం అవు తుంది. ఇన్ని పోషక విలువలు కలిగి ఉండటం వల్ల ఈ సీతాఫలానికి భలే గిరాకీ ఉంటుందని వినియోగదారులు అధిక సంఖ్యలో విక్రయిస్తున్నారన్నారు.

## పోలీసులు గుడుంబా దాడులు



**కేసముద్రం, అక్టోబర్ 17, ప్రభాతవార** మండలంలోని రంగాపురంలో గురువారం కేసముద్రం పోలీసులు గుడుంబా దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా 100 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి 5 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ మురళీధర్‌రాజు తెలిపారు. గుడుంబా రహిత జిల్లాగా మార్చేందుకు పోలీసులు చేపడుతున్న ఈ కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని ఎస్ఐ కోరారు. గుడుంబా సేవనం వల్ల కలిగే నష్టాన్ని ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులకు వివరించారు. ఈ దాడుల్లో స్పెషల్ బ్రాంచ్ ఎస్ఐ ఇమామ్, సిబ్బంది రాజు, మహేందర్, హైమ, అరుణ పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ లోన్‌పై కాంగ్రెస్ నాయకుల రాజకీయం

**-ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మైలారం గ్రామ ప్రజలు**



**శాయంపేట అక్టోబర్ 17, ప్రభాతవార్త** ఎస్సీ కార్పొరేషన్ లోన్‌పై కాంగ్రెస్ నాయకులు రాజకీయం చేయడం సరైంది కాదని మైలారం గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం శాయంపేట మండలం మైలారం గ్రామాన్ని గత ఏడాది పైలెట్ ప్రాజెక్టు అర్హులైన అభ్యర్థులకు ఎస్సీ కార్పొరేషన్ అజయ్ స్కీం క్రింద 72 మందిని పార్టీలకతీతంగా ఎంపిక చేశారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 72 అభ్యర్థుల పేర్ల నుండి 24 అభ్యర్థుల పేర్లను కావాలని కాంగ్రెస్ నాయకులు మండల అధికారులతో కుమ్మక్కై తొలగించారని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు దళితులు మీద చిత్తశుద్ధి ఉంటే 24 పేర్లతో పాటు ఒక్ 30మందికి లోన్ మంజూరయ్యే విధంగా కృషి చేయాలని కోరారు. రాజకీయం చేయాలంటే ఎస్సీ కార్పొరేషన్ లోన్ మంజూరైన అభ్యర్థులపై కక్ష సాధింపు సరైంది కాదని పేర్కొన్నారు. గతంలో మంజూరైన వాటితో పాటు ఇంకా కొంత మందికి ఇప్పిచ్చాలే తప్ప రాజకీయం చేయవద్దని గ్రామస్తులు వాపోయారు. దీని వల్ల రాభోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.

## విద్యార్థులకు దుస్తుల పంపిణీ

**గూడూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త**

మండలంలోని సీతానాగారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గురువారం స్కూల్ యూనిఫామ్ పంపిణీ చేసారు. ప్రభుత్వం సరఫరా చేసిన ఈ ఏకరూప దస్తులను పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పులి దేవేందర్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బేతంచర్ల పాఠశాలలో కొమురంభీం వర్ధంతి

**గూడూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త** మండలంలోని మచ్చర్ల శివారు బేతంచర్ల గిరిజన ప్రాథమిక పాఠశాలలో గురువారం మన్యెం వీరుడు కొమురం భీం వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొమురంభీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కొటెం లక్ష్మయ్య, ఈసం ఎల్లయ్య, ఈసరామయ్య, ఈసం నరసయ్య, ఈసం శ్రీకాంత్, ఉపాధ్యాయులు ముయ్యబోయిన వెంకన్న, రేగ సాంబయ్య, అంగన్వాడీ హెల్పర్ పూలమ్మ పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు

**పర్వతగిరి, అక్టోబర్ 17, ప్రభాతవార్త**



పర్వతగిరి మండలంలోని చింత నెక్కొండ గ్రామానికి చెందిన దబ్బేట ఉప్పలమ్మ ఇటీవల మృతి చెందగా గురువారం జరిగిన దశదిన కార్యక్రమాన్ని పురస్కరించుకొని దబ్బేట ఉప్పలమ్మ చిత్రపటానికి నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు.మృతురాలు కుటుంబ సభ్యులను నాయకులు పరామర్శించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, ఆర్ఎస్‌పి వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు దబ్బేట నరసయ్య, మాసాని యాకూబ్, చింత నెక్కొండ గ్రామ మాజీ ఎంపిటిసి దబ్బేట యాలాద్రి, జన్ను యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా రవాణా చేస్తున్న ఇద్దరి అరెస్టు

**పరకాల,ప్రభాతవార్త:**



శాయంపేట మండలం కొప్పుల గ్రామ శివారులో సూర్యనాయక్ తండా నుండి కొప్పులకు గుడుంబా రవాణా చేస్తున్న ఇద్దరిని రూట్ వాచ్ చేస్తున్న ఎక్సైజ్ ఎస్సై జ్యోతి,కానిస్టేబుల్‌లు అఖిల్ విజయ్ కుమార్,శ్రీనివాస్‌లు పట్టుకొని అరెస్టు చేశారు.సూర్యనాయక్ తండాకు చెందిన బానోతు నరేష్,అజీమిర రాజు వద్ద నుండి 10 లీటర్ల గుడుంబా రెండు బైక్‌లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

# వాల్మీకి సందేశాలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకము...

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి**

వాల్మీకి సందేశాలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వాల్మీకి జయంతి వేడుకలకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాల్మీకి సందేశాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని మహర్షి వాల్మీకి యొక్క సందేశాలు సమాజాన్ని సద్గుణ మార్గంలో నడిపే విధంగా ఉంటాయని అన్నారు. వాల్మీకి జీవితం, సాహిత్య సేవలు, సమాజానికి ఎంతో ఆచరణాత్మకమని తెలిపారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ వాల్మీకి, ప్రాచీన భారతీయ సంస్కృతి, సాహిత్యంలో ప్రముఖ వ్యక్తి అన్ని అన్నారు. రామాయణం వంటి మహా కావ్యాన్ని రచించి, సామాన్య ప్రజలకు నైతికత, ధర్మం, మరియు జీవన సారాన్ని నేర్పించారని అన్నారు. వాల్మీకి జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం చాలా సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ అధికారి శైలజ, వివిధ కుల సంఘాల నాయకులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి పత్తి కొనుగోళ్లు ప్రారంభం

### నాణ్యత ప్రమాణాలు తప్పకుండా కలిగి ఉండాలి

### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా



**జనగామ టౌన్, అక్టోబరు 17 ప్రభాతవార్త :**

పత్తి కొనుగోలుకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా పది జిన్నింగ్ మిల్లులో ఈనెల 18 (శుక్రవారం)నుంచి సీసీఐ ద్వారా ప్రభుత్వ మద్దతు ధర ప్రకారం కొనుగోళ్లు ప్రారంభమవుతుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. పత్తి కొనుగోలుకు సంబంధించి గురువారం మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాసా సంబందిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనగామ జిల్లా వ్యాప్తంగా 1,25,925ఎకరాల్లో పత్తి సాగు చేయగా 1,00,740.55టనునల దిగుబడి అంచనా వేయడం జరిగిందని, ఇందుకు తగినట్టుగా సజావుగా కొనుగోలు జరిగేలా అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. పత్తి కొనుగోలుకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా పది జిన్నింగ్ మిల్లులో సీసీఐ ద్వారా ప్రభుత్వ మద్దతు ధర ప్రకారం కొనుగోలు ప్రారంభమవుతుందన్నారు. రైతులందరూ 8శాతానికి పత్తి తేమ ఉండేలాగా చూసుకొని తీసుకవచ్చి మద్దతు ధర రూ.7,521పొందాలని తెలియచేశారు. 8శాతం నుంచి తేమశాతం పెరిగిన ప్రతీ ఒక్క శాతానికి ఒక శాతం చొప్పున ధర తగ్గుతుందని, రైతులు ఈ విషయాన్ని గమనించి సరైన తేమశాతంతో పత్తిని తీసుకుని వచ్చి మద్దతు ధర పొందాలని కోరారు. ఈసారి వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ద్వారా ఏర్పాటు చేసిన వాట్సప్ చాట్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలియచేశారు. 88972 81111నెంబర్‌ను మొబైల్లో సేవ్ చేసుకొని హాయ్ అని టైప్ చేయడం ద్వారా కాటన్ అమ్మకం, అర్హత, తక్‌పట్టీ వివరాలు, చెల్లింపుస్థితి, సీసీఐ సెంటర్‌లో వేచి ఉండే సమయం వంటి వివరాల్లో తెలుసుకోవచ్చునన్నారు. సీసీఐకి పత్తి అమ్ముకోవాలంటే ఆధార్ ప్రామాణికత అనేది తప్పనిసరి అని ఆధార్ ప్రామాణికత ఉండేవిధంగా ముందుగానే సరిచూసుకొని రావాలన్నారు.

పత్తి కొనుగోలు చెల్లింపులను ఆధార్‌తో అనుసంధానం అయిన బ్యాంకు ఖాతాల్లో మాత్రమే జమ చేయడం జరుగుతుందని, రైతులు తమ ఆధార్‌కు అనుసంధానమైనటువంటి బ్యాంక్ ఖాతా యాక్టివ్‌గా ఉండేలా చూసుకోవాలన్నారు. తూనికలు, కొలతలు శాఖ అధికారులను జిల్లాలో గల అన్ని జిన్నింగ్ మిల్లులను తనిఖీ చేసి సరిగా ఉండేలా చూడమని కలెక్టర్ ఆదేశించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా జిన్నింగ్ మిల్లుల యాజమాన్యం సరైన జాగ్రత్తలు తీసుకునేలా అగ్నిమాపక శాఖ అధికారి విజిట్ చేసి సూచనలు చేయాలన్నారు. జిన్నింగ్ మిల్లులలో రైతులకు కనీస మౌళిక వసతులైన తాగునీరు, నీడ వంటి సదుపాయాలను కచ్చితంగా కల్పించాలని ఆదేశించారు. జిన్నింగ్ మిల్లులో కొనుగోలు జరిపేటప్పుడు టోకెన్‌సిస్టం అమలు చేసి క్రమబద్ధీకరించాలని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, జిల్లా మార్కెటింగ్ అధికారి నరేందర్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి రామారావు నాయక్, ఎలక్ట్రిసిటి ఎస్ఈ వేణుమాధవ్, జిల్లా రవాణాశాఖ అధికారి ఎంఎ ఖలీల్, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి రాములు, సీసీఐ అధికారులు నర్సిరెడ్డి, తిరుపతిరెడ్డి, ఏఎంసీ సెక్రటరీలు జిన్నింగ్ మిల్లుల యజమానులు పాల్గొన్నారు.

# వైద్య విద్యార్థులకు ఎలాంటి సమస్యలు లేకుండా చూస్తాం

### జిల్లా వైద్య కళాశాలను సందర్శించిన కలెక్టర్, ఎమ్మెల్యే

### విద్యార్థుల కోసం రెండు బస్సులు ఏర్పాటు

### ఈ నెల 21 నుండి రెండో సంవత్సరం వైద్య విదార్థులకు తరగతులు ప్రారంభం

### హాస్టల్ నుండి కళాశాల వరకు సిసి రోడ్డు నిర్మాణానికి కలెక్టర్ ఎమ్మెల్యే హామీ



**గణపురం, అక్టోబర్ 17, ప్రభాతవార్త**

జిల్లాలో చదువుకుంటున్న వైద్య విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హామీ ఇచ్చారు. గురువారం గణపురం మండలం చెల్పూర్ శివారులోని జిల్లా వైద్య కళాశాలనువారు సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల హాస్టల్‌లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కళాశాల నిర్వహణపై ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ వారికి వివరించారు. అనంతరం ఎమ్మెల్యే కలెక్టర్ మాట్లాడుతూ వైద్య విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా హాస్టల్ నుండి నేరుగా రెండు బస్సులను ఆసుపత్రి వరకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఈ నెల 21 నుండి రెండవ సంవత్సరం వైద్య విద్యార్థులకు తరగతులు ప్రారంభ మవుతాయని, కళాశాల నుండి హాస్టల్ వరకు నూతనంగా సిసి రెండవ సంవత్సర వైద్య విద్యార్థులకు తరగతులు ప్రారంభమవుతాయని, కళాశాల నుండి హాస్టల్ వరకు నూతనంగా సిసి రోడ్డు ఏర్పాటు చేసి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని వారు ఈ సందర్భంగా అన్నారు. కళాశాలను సందర్శించి విద్యార్థుల కోసం బస్సులను ఏర్పాటు చేయడంతో పాటు సిసి రోడ్డు నిర్మాణానికి హామీ ఇచ్చిన కలెక్టర్ ఎమ్మెల్యేలకు కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ జిల్లా ప్రధాన ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్‌లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# చెక్కుల పంపిణీలో.. ఇందిరమ్మ కమిటీల గొడవ..!

### నివురుగప్పిన కుంపటిలా మండలంలో వర్గపోరు

### ఎమ్మెల్యే డా.మురళినాయక్ సమక్షంలో బైటపడ్డ వైనం

### కాంగ్రెస్‌ను ఏరికోరి గెలిపించుకుంటే ఈవర్గపోరు ఎందుకని ప్రజల్లో చర్చ

### వర్గపోరుతో పార్టీకి నష్టం వాటిల్లే ప్రమాధం ఉందంటున్న ఓటర్లు



**నెల్లికుదురు, అక్టోబర్ 17, ప్రభాతవార్త**

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన లబ్దిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందించడానికి గురువారం మండల కేంద్రంలో స్దానిక ఎమ్మెల్యే డా.మురళినాయక్ చేతుల మీదుగా పంపిణీ చేస్తున్న క్రమంలో అక్కడే ఉన్న కొందరు నాయకులు, కార్యకర్తలు ఇందిరమ్మ కమిటీలను ఏకపక్షంగా ఏర్పాటు చేస్తున్నారని, కాంగ్రేస్ పార్టీకోసం పూర్వం నుండి కష్టపడి పనిచేస్తున్న నాయ కులను, కార్యకర్తలను కాదని కొందరు నాయకులు ఇష్టానుసారంగా తమకు నచ్చినవారికి చోటు కల్పిస్తున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే డా.మురళినాయక్ మాట్లాడుతూ... ఇందిరమ్మ కమిటీలు ప్రారంభ దశలోనే ఉన్నాయని, అపోహాలకు పోవద్దని, పార్టీకోసం శ్రమించినవారు తన గుండెల్లో ఉన్నారని, అందరికి సముచిత స్దానం కల్పిస్తామన్నారు. ఐనప్పటికి కార్యకర్తలు, నాయకులు పార్టీకోసం పనిచేసిన వారికి సముచిత స్దానం కల్పించాలని మరోసారి ఎమ్మెల్యే చుట్టుచేరి అడ్డుకున్నారు. పార్టీకోసం పనిచేసిన కార్యకర్తలు, నాయకులు ఎవరు అదైర్యపడొద్దని ఎమ్మెల్యే మరొసారి చెప్పడంతో గొడువ సద్దుమణిగింది. ఇది ఇలా ఉంటే గొడవ దగ్గరే ఉన్న ఏ పార్టీలకు సంబంధంలేని మాములు ప్రజలు మాత్రం కాంగ్రేస్ పార్టీని ఏరికోరి గెలిపించుకుంటే ఈ వర్గపోరు ఎందుకని, అందరూ కలిసి ప్రజలకు కావాల్సి న సంక్షేమాలు, రైతులకు రుణమాఫీ కాకుండా మిగిలిన రైతుల రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లను ప్రజాపాలనను కోరుకున్న ప్రజలకు అందేలా చూడాలని, కానీ ఏలాంటి వర్గాలు లేవంటూనే ఈలాంటి ఎంపి, ఎమ్మెల్యే వర్గపోరుతో పార్టీకి నష్టం వాటిల్లే ప్రమాధం ఉందని ప్రజాపాలనను కోరుకున్న ప్రజలు సూచిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల, జిల్లా నాయకులతో పాటు వివిద గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాల్మీకి జీవితం ఆదర్శనీయం...

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

**ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి**

సాధారణ వ్యక్తి స్థాయి నుంచి మహర్షిగా ఎదిగిన వాల్మీకి జీవితం అందరికి ఆదర్శనీయమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం వాల్మీకి మహర్షి జయంతిని పోలీసు అధికారులతో కలిసి ఎస్పీ ఘనంగా నిర్వహించి, వాల్మీకి మహర్షి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...రామాయణాన్ని సంస్కృతంలో రచించి, భారతావనికి అందించిన మహనీయుడు వాల్మీకి అని కొనియాడారు. వాల్మీకి రచనలు నైతిక పరివర్తనను వెల్లడిస్తుందని, ధర్మాన్ని అనుసరించి ఎలా జీవించాలో దిశానిర్దేశం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఓఎస్‌డి బోనాల కిషన్, రిజర్వు ఇన్స్పెక్టర్‌లు నగేష్, రత్నం, సీసీ ఫసియొద్దిన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి పోటీలకు ఉప్పరపల్లి విద్యార్థిని

**చెన్నారావుపేట, అక్టోబర్ 17, ప్రభాతవార్త:**

రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు మండలంలోని ఉప్పరపల్లి పాఠశాల విద్యార్థిని ఎంపికైనట్లు హెచ్ఎం జయ తెలిపారు. వరంగల్, రెడ్డిపాలెం ఇన్ ఫ్రాంట్ జీసస్ పాఠశాలలో ఇటీవల జరిగిన వరంగల్ జిల్లాస్థాయి సబ్ జూనియర్స్ బాల బాలికల సాఫ్ట్ బాల్ పోటీలలో పాఠశాల 8వ తరగతి విద్యార్థి చిలపాక ద్రాక్షయని అత్యుత్తమ ప్రతిభ కనపరిచిందన్నారు. ఈ మేరకు రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైందన్నారు. రాష్ట్రస్థాయి పోటీలు ఈ నెల 19,20 తేదీలలో రెడ్డిపాలెం ఇన్ ఫ్రాంట్ జీసస్ పాఠశాలలోనే జరుగుతాయన్నారు. రాష్ట్రస్థాయి పోటీలలో కూడా అత్యుత్తమ ప్రతిభను కనబరచాలని, పాఠశాల విద్యార్థులు క్రీడారంగంలో ముందంజలో ఉండడానికి కృషి చేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయురాలు స్వప్న కృషిని విద్యార్థిని ద్రాక్షాయనిని హెచ్ఎం జయ ఉపాధ్యాయులు సునీత, శశిధర్, సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు, ఉదయ్ కుమార్, సిహెచ్ మాధవి, మొగిలి, జి.సుందర్, కె.మాధవి, వర్ధెల్లి సతీష్ కుమార్, రమాదేవి, రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ జాహెద్, క్రాఫ్ట టీచర్ చింతకింది ఇందిర అభినందించారు.

# వాల్మీకి మహర్షి జీవితం ఆదర్శనీయం

## వరంగల్ కలెక్టర్ డా.సత్యశారద

**పోచమ్మమైదాన్ కార్పొరేషన్,ప్రభాతవార్త:** ఆదికవి, మహాకవి సీతారాముల గాధను పవిత్ర రామాయణంగా రచించిన మహానీయుడు వాల్మీకి మహర్షి జీవితం అందరికీ ఆదర్శనీయమని వరంగల్ కలెక్టర్ డా.సత్య శారద అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి వాల్మీకి జయంతి ఉత్సవాల్లో కలెక్టర్ సత్యశారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి వాల్మీకి చిత్రపటం వద్ద జ్యోతి వెలిగించి పూలమాల వేసి నివాళ్లర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ కృషి ఉంటే మనుషులు రుషులవుతారని, చరిత్రే చెపుతోందని, ఈ రోజు వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా జరుపుకుంటున్నామని అన్నారు. మహానీయుల జీవితాన్ని ఆదర్శంగా స్ఫూర్తిగా తీసుకుని వారి అడుగు జాడల్లో నడిచి తమ జీవిత లక్ష్యాలను ఉన్నతంగా తీర్చి దిద్దుకోవాలన్నారు. రామాయం అందించిన ఆదికవి అని గుర్తు చేశారు. జ్ఞానం ఎవరి సొత్తు కాదని, కృషి చేస్తే జ్ఞాన సముపార్జన ఎవరికైనా సాధ్యమే అన్నారు. అది బోయ వర్గానికి చెందిన వాల్మీకీ విషయంలో నిరూపితమైందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారి పుష్పలత, జెడ్పి సిఇఓ రామిరెడ్డి, జిల్లా ఎస్సి సంక్షేమ శాఖ అధికారి భాగ్యలక్ష్మి, జయంతి, ఇతర అధికారులు, వాల్మీకి సంఘం నాయకులు సాంబశివరావు, ఐలయ్య, కలెక్టరేట్ పర్యవేక్షులు రమేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.








# రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో మల్లంపల్లి విద్యార్థులు





**దుగ్గొండి, అక్టోబర్ 17, ప్రభాతవార్త:** మండలంలోని మల్లంపల్లి హైస్కూల్ విద్యార్థులు జనగాం కావ్యశ్రీ, వెండి మేఘన రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అజ్మీర భద్రమ్మ అన్నారు. మండలంలోని మల్లంపల్లి పాఠశాలలో విద్యార్థులను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా పీడీ లింగమూర్తి మాట్లాడుతూ ఈ నెల 18, 19, 20 ఇన్‌ఫ్రంట్ జీసెస్ పాఠశాల రెడ్డిపాలెం నందు నిర్వహించబడును. సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ జూనియర్స్ రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆటలతో మానసిక శారీరక దారుఢ్యం పెంపొందిస్తుందన్నారు. భవిష్యత్‌లో మంచి మార్గాలను చూపిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృపాల్, దేవేందర్, శ్రీనివాస్, మహేంద్రనాద్, రఘునాథం, కిషన్, స్వప్న, నిర్మళ, నగేష్, సుధాకర్ పాల్గొన్నారు.

# ఉద్యమంలా బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

## పాల్గొనన డా.వన్నాల వెంకట రమణ

**పోచమ్మమైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త:** వరంగల్ తూర్పు నియోజకవర్గంలో యువతతో పాటు ప్రజలు, ఇతర పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బిజెపి పార్టీ సభ్యత్వం తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా వరంగల్ చౌరస్తాలో గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు వరంగల్ జిల్లా సంయుక్త మోర్చాల సభ్యత్వ నమోదు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా.వన్నాల వెంకట రమణ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు క్యాంపు నిర్వహించారు. వందలాది మంది ప్రజలు నరేంద్ర మోడీ పాలనకు మద్దతుగా సుమారు 600 మంది సభ్యత్వం పొందారు. ఇప్పటి వరకు వరంగల్ జిల్లా వ్యాప్తంగా 57,000 మంది స్వచ్ఛందంగా సభ్యత్వం పొందారు. ఈ కార్యక్రమంలో బిజెపి సభ్యత్వ జిల్లా ప్రముఖ్ కుసుమ సతీష్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కాసు శిల్ప, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ సా, రేపల్లె స్వర్ణజ, తోటకూరి రాజేశ్వరి, మార్త ఉష, పిట్ల సరస్వతి, ఐతం స్వరూప, దేవి, అపర్ణ, శర్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు కనుకంట్ల రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



# పార్టీ కార్యకర్తల్లో విభేదాలు లేవు

## నడికూడ కాంగ్రెస్ గ్రామ కమిటి అద్యక్షుడు నవీన్

**నడికూడ,ప్రభాతవార్త:** నడికూడ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలు లేవని గ్రామ కమిటి అద్యక్షుడు తాళ్ల నవీన్ అన్నారు.నడికూడలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీలో నడికూడ గ్రామ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తల సమక్షంలోనే సభ్యులను నియమించడం జరిగిందన్నారు.గ్రామంలో కొందరు చేస్తున్న ఆరోపణలు సరికావని అన్నారు.పార్టీలో కొత్త పాత తేడా లేదన్నారు.రాబోయే రోజుల్లో పార్టీ కోసం పని చేస్తున్న ప్రతీ ఒక్కరికి గుర్తింపు ఉంటుందని పార్టీ కోసం ప్రతీ ఒక్క కార్యకర్త కృషి చేయాలని ఆయన కోరారు.

# నిరుపేదలు, కార్యకర్తలే నా ఆప్తులు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

## కార్యకర్త కుటుంబానికి పరామర్శ

**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త:** అధికారం, పదవులు తనకు ముఖ్యం కాదని, తనను నమ్ముకున్న కార్యకర్తలు, నిరుపేద కుటుంబాలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ 32వ డివిజన్ ముఖ్య నాయకుడు మాటేటి శ్యామ్ సతీమణి శ్రావణి ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న నరేందర్ గురువారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని మనోధైర్యాన్ని కల్పించారు.

### ప్రతి కార్యకర్తను కాపాడుకునే బాధ్యత నాది

వరంగల్ తూర్పులో తెలంగాణ రాష్ట్ర వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్‌లో చేరిన పలువురు టాక్సి డ్రైవర్లకు పార్టీ కండువా కప్పారు. తెలంగాణ సేవా టాక్సి అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ వరంగల్ డిస్ట్రిక్ వైస్ ప్రెసిడెంట్ దోనికాల ప్రవీణ్ గౌడ్ వారి యూనియన్ నాయకులతో పాటు 32వ డివిజన్‌కు చెందిన పలువురు నాయులు నరేందర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తను గుండెలో పెట్టుకుని కాపాడుకునే బాధ్యత తనదన్నారు. కార్యకర్తకు ఎలాంటి కష్టం వచ్చినా వారికి తోడుగా ఉంటానని, రానున్న రోజుల్లో మరింత మంది పార్టీలో చేరడానికి సిద్ధంగా ఉన్నారని నరేందర్ అన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారిలో కోట వీరభద్రయ్య, కర్ర యుగందర్, నూకల రమేష్, ఐలోని స్వామి, నితిన్, పులిపాటి అరుణ్, జుబేర్, ఆదిత్య, గడ్డం సాగర్, కోట కిరణ్, బాలరాజు, కొంగ సిద్దార్థ, నవాజ్ హైమత్, శ్రీకాంత్, వంశీ, సమీర్; సారంగపాణి, రంజిత్, పవన్, యుగేందర్, మురళీ, శివ, రమేష్, అశోక్, బాలు, రవి, శ్రీనివాస్, ప్రశాంత్, వసీం, కార్తీక్, చరణ్, శ్రీనివాస్, గణేష్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో 32వ డివిజన్ అధ్యక్షుడు పొగాకు సందీప్, 40వ డివిజన్ అధ్యక్షుడు పూజారి విజయ్, కుడా మాజీ డైరెక్టర్ మోడెం ప్రవీణ్, పరదేశీ రాజేష్, దస్తగిరి వేణు తదితరులు పాల్గొన్నారు.





# రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల్లో ములుగు జిల్లా అధ్యక్షుడిగా ప్రవీణ్ కుమార్



**పోచమ్మమైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 17, ప్రభాతవార్త** ఇటీవల ఉత్కంఠ భరితంగా నిర్వహించిన రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల్లో ములుగు జిల్లా అధ్యక్షుడిగా ఆర్యవైశ్య ముద్దు బిడ్డ బాదం ప్రవీణ్ కుమార్ గెలిచాడు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా బిజెపి సీనియర్ నేత గందె నవీన్ గుప్తా శుభాకాంక్షలు తెలిపారు.

# హనుమకొండ కెఎల్ఎన్‌రెడ్డి కాలనీలో కుక్కల బెడద

**ప్రభాతవార్త- సుబేదారి:** హనుమకొండ సుబేదారిలోని కేఎల్ రెడ్డి కాలనీలో కుక్కల బెడతలో పాదాచారులు, కాలనీవాసులు బెంబేలెత్తిపోతున్నారు. పదుల సంఖ్యలో క్కులు కాలనీలో తిరుగుతూ వాహనదారుల మీదకి ఎగబడటంతో భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ కుక్కల బెడద నుంచి కాలనీవాసులను, వాహనదారులను రక్షించాలని అధికారులకు కాలనీ వాసులు విజ్ఞప్తి చేశారు.



# ఎన్‌పిఆర్ నగర్‌లో బంగారం చోరీ

**పోచమ్మమైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 17, ప్రభాతవార్త** వరంగల్ తూర్పు నియోజకవర్గం దేశాయిపేటలోని ఎన్‌పిఆర్ నగర్‌కు చెందిన ఎస్‌కె.హీనా సుల్తానా ఇంట్లో చోరీ జరిగింది. బుధవారం మధ్యాహ్నం సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి ఆరు తులాల బంగారం, 45 తులాల వెండి, కొంత నగదు దొంగిలించారు. బాధితులు ఇంతేజార్గంజ్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు.

# సీసీఐ ద్వారా పత్తి క్వింటాల్‌కు రూ.10వేలకు కొనుగోలు చేయాలి

**-రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యచందునాయక్**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*
అంతర్జాతీయంగా పత్తిధర పెరిగిందని, మన దేశంలో, రాష్ట్రంలోజిల్లా వ్యాప్తంగా రైతులు పండించిన పత్తిపంటను కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా సీసీఐ ఆధ్వర్యంలో ప్రభుత్వం మద్దతు ధర పదివేల రూపాయలు రైతులకు ఇచ్చి కొనుగోలు చేయాలని రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందునాయక్ డిమాండ్‌చేశారు. గురువారంజిల్లా మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో భూక్యచందునాయక్ పాల్గొని మాట్లాడుతూ జిల్లాలోసుమారు కోటి30లక్షల ఎకరాలలో రైతులు పత్తిపంటను సాగు చేశారని, వర్షాలు, పొడి వాతావరణం వలన చీడపీడ రోగాలు వచ్చిన సందర్భంలో రైతులు నివారణ చర్యలు క్రిమిసంహరక మందులు పెద్ద ఎత్తున వాడటం మూలంగా ఎకరానికి 30నుంచి 40వేల రూపాయల పెట్టుబడి పెద్దఎత్తున పెట్టడం జరిగిందని, రైతులకు నష్టం జరిగే అవకాశం ఉందని ఎకరాకు సుమారు 15క్వింటాళ్ల దిగుబడి రావాల్సిందిపోయి కేవలం ఐదునుంచి పది క్వింటాళ్ల వరకే వచ్చే పరిస్థితి కూడా లేదని ప్రభుత్వం సీసీఐ ద్వారా కొనుగోలు కేంద్రాల్లో తేమశాతంతో సంబంధం లేకుండా రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు చేయాలని సీసీఐ కేంద్రాల్లో వచ్చిన ప్రతీ రైతు పంటను కొనుగోలుచేసి గిట్టుబాటు ధర వచ్చేవిధంగా చర్యలు చేపట్టాలని, తేమ తరుగు రెండుశాతం కమిషన్ తూకాలలో వే బ్రిడ్జి కాంటాలో తేడాలు రాకుండా ఫైర్‌సేఫ్టీ ఉండే విధంగా జిల్లాలో వ్యవసాయ మార్కెట్‌లో పరిధిలో నడుస్తున్నటువంటి చిల్లర కాంటాలపై చర్యలు తీసుకొని రైతులకు సహకరించాలన్నారు. జిల్లాకేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో 2007లో మూడుకోట్ల 18లక్షలతో నిర్మించిన పత్తియార్డులో పత్తికొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని, అదేవిధంగా స్టేషన్‌ఘన్‌పూర్ మార్కెట్‌లో పత్తికొనుగోలు కేంద్రం ఏర్పాటుచేయాలని, జిల్లాలోప్రైవేటు కాటన్ మిల్లుల వద్ద ఏర్పాటు చేసే సీసీఐ కొనుగోలు కేంద్రం అధికారులు రైతులకు న్యాయం చేసే విధంగా వ్యవహరించాలని మిల్లర్లతో కుమ్మక్కుకాకుండా కలెక్టర్ చర్యలు చేపట్టాలన్నారు.



జనగామ వార్త
జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం



# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే

*దేవరుప్పుల, అక్టోబరు 17 (ప్రభాతవార్త) :*
దేవరుప్పుల మండలం రామరాజుపల్లి గ్రామంలో ఐకేపీ వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని, ధాన్యం కొనుగోలు చేసిన వారం రోజుల్లోపే రైతుల ఖాతాలో డబ్బులు జమ చేస్తామని తెలిపారు. రైతులకు కావాల్సిన సౌకర్యాలు



కల్పించాలని, ఎలాంటి కోతలు లేకుండా కొనుగోలు చేయాలని సూచించారు. రైతులు పండించిన వరిధాన్యానికి క్వింటాల్‌కు రూ.2300 ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతు పండించిన ధాన్యానికి మద్దతు ధర ఇవ్వడంతోపాటు సన్న ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందించి రైతు పక్షపాతిగా సీఎం రేవంత్‌రెడ్డిన రైతులకు అండగా నిలిచారన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యానికి సరైన మద్దతు ధర ఉంటుందని అన్నారు. నాణ్యత లోపం పేరుతో రైతులను మోసం చేస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు నల్ల శ్రీరాములు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు వడ్లకొండ తార, డీఆర్‌డీవో వసంత ఆర్టీఓ కొము రయ్య, డీపీఎం రాజేంద్రప్రసాద్, ఎంపీఓ సురేష్‌కుమార్, ఐకేపీ ఏపీఎం వెంకటరెడ్డి, గ్రామపార్టీ అధ్యక్షుడు పురుషోత్తం, కృష్ణ, ఆయా శాఖల అధికారులు, కాంగ్రెస్‌పార్టీ ముఖ్యనాయకులు, యువజన నాయకులు, మహిళా సంఘాల నాయకురాలు, మహిళలు, రైతులు పాల్గొన్నారు.

# ధరణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*జనగామ టౌన్, అక్టోబరు 17 (ప్రభాతవార్త) :*
రెవెన్యూకు సంబంధించిన వివిధ అంశాలపైన అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ‌తో కలిసి కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్ని మండలాల తహసీల్దార్లతో గురువారం కలెక్టరేట్‌లో మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో రివ్యూ చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. మీ సేవ ద్వారా వచ్చిన దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టకుండా నిర్దేశిత సమయంలో జారీచేయాలన్నారు. పీడీఎస్ షాపులను ఎప్పటికప్పుడు తహసీల్దార్లు తనిఖీలు చేయాలన్నారు. ప్రతీనెల మొదటి వారంలోగా తనిఖీలు పూర్తిచేయాలన్నారు. ప్రతీ రేషన్‌షాపులో సూచిక బోర్డు ఉండేలా చూడాలన్నారు. ప్రతీ నెల చివరివారంలో సివిల్‌రైట్స్ డేని తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. ఇసుక అక్రమ రవాణాపైన తహసీల్దార్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని, స్థానిక పోలీస్ అధికారులతో ఎప్పటికప్పుడు ఇసుక అక్రమ రవాణా కాకుండా పర్యవేక్షించాలన్నారు. తహసీల్దార్ల అనుమతి ఉంటేనే ఇసుక రవాణా జరగాలన్నారు. గ్రామసభలు పెట్టి ప్రజలకు చైతన్యం కలిగించాలని, ఇసుక అక్రమ రవాణా అవుతుందని ప్రజలకు తెలిస్తే వెంటనే సమాచారం అందించేందుకు వీలుగా వారికి ఫోన్ నంబర్ ఇవ్వాలన్నారు. అన్ని మండలాలలో ధాన్యం కొనుగోలుకేంద్రాలు పూర్తిస్థాయిలో ప్రారంభం అయ్యేలా చూడాలన్నారు. ప్రత్యేకంగా ఈసారి సన్నరకం ధాన్యానికి కూడా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసినందున అందులో అన్నిరకాల యంత్రాలు పరికరాలు ఉన్నాయా లేవా అని మానిటరింగ్ చేయాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. సమావేశంలో జనగామ ఆర్డీవో కొమురయ్య, కలెక్టరేట్ ఏవో, అన్నిమండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.



# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

*దేవరుప్పుల, అక్టోబరు 17 (ప్రభాతవార్త) :*
దేవరుప్పుల మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల కనీసం మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డికి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసగాని సుమ మాట్లాడుతూ మండలంలో ఉన్న రామరాజుపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం సరిగా లేకపోవడం వలన విద్యార్థులకు ప్రజలు ఇబ్బందిపడుతున్నారని, ఒక్కో సమయంలో బస్సులు రాకపోవడం వలన కళాశాలలకు వెళ్లే విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో సమస్యలను వెంటనేపరిష్కరించాలని గ్రామంలోఉన్న ప్రభుత్వ పాఠశాలలో వసతులు సరిగా లేకపోవడం వలన పేద మధ్య తరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు వేరే గ్రామాలకు వెళ్లి చదువుకుంటున్నారని, గ్రామంలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు.

# కలెక్టరేట్‌లో ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి

*జనగామ టౌన్, అక్టోబరు 17 (ప్రభాతవార్త) :*
జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం జరిగిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా, అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ హాజరై మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా కలెక్టర్ రిజ్వాన్‌భాషా మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ అనుసరించాల్సిన ఆదర్శ కావ్యం రామాయణం.. అలాంటి రామయణాన్ని రచించిన వాల్మీకి అందరికి స్ఫూర్తి దాయకమన్నారు. ప్రతీరోజూ మనం చేసే పనుల్లో మానవతా ధృక్పథం కలిగి ఉండాలని, అలాగే చేసే ప్రతీ పనికి అంకితభావంతో చేయాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి బి.రవీందర్, కలెక్టరేట్ ఏఓ మన్సూర్, వాల్మీకి బోయ కమ్యూనిటీ జిల్లా అధ్యక్షులు రాజు, గౌరవ అధ్యక్షులు యాదగిరి, ఉపాధ్యక్షులు రాజు, భూపతి, జనరల్ సెక్రటరీ వెంకటేశం, వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# ప్రమాదాల నివారణకోసం హైవేరోడ్లపై డీసీపీ తనిఖీలు

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*
నేషనల్ హైవే రోడ్లపై జరుగుతున్న ప్రమాదాలను తగ్గించేందుకు గాను గురువారం సాయంత్రం సీఐ దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్‌హెచ్ఎఐ కన్సల్టెంట్, ఎల్‌టీ సిబ్బందితో కలిసి డీసీపీ రాజమహేంద్రనాయక్ పెంబర్తి శివారునుంచి గణపురం శివారు వరకు నేషనల్ హైవే రోడ్లును తనిఖీలు చేశారు. ఈసందర్భంగా ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలు, లైటింగ్ ఏర్పాట్లు ఇతరజాగ్రత్తల గురించి వివరాలు అడిగి తెలుసుకుని తగిన సూచనలు సలహాలు అందచేశారు. జనగామకు వచ్చే దారిలో జనగామ నుంచి హైదరాబాద్ వైపు వెళ్లే దారి, వరంగల్ వైపు నుంచిజనగామకు వచ్చే జంక్షన్‌లో రోడ్డు ప్రమాదాలు కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి డీసీపీ వివరించారు. తనిఖీలలో జనగామ సీఐ దామోదర్‌రెడ్డి, రఘునాథపల్లి ఎస్ఐ నరేష్, నేషనల్ హైవే కన్సల్టెంట్ మల్లికార్జున్, సిబ్బంది పాల్గొన్నారు.



# నిత్యావసర సరుకుల పంపిణీ

*తరిగొప్పుల, అక్టోబరు 17 (ప్రభాతవార్త) :*
మండలకేంద్రంలోని అక్కరాజుపల్లి గ్రామానికిచెందిన గొలుసుల రాములు ఇటీవల మరణించగా గ్రామ రెయిన్‌బో యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు అంకం రాజు ఆధ్వర్యంలో గురువారం మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి 25కిలోల బియ్యం, వంట సామాగ్రి అందచేశారు. ఈకార్యక్రమంలో భోగం అనూప్, అక్తర్, సాంబరాజు పాల్గొన్నారు.



# పత్తి రైతు గోస... పట్టించుకోని ప్రభుత్వం

## -రైతన్నకు బీఆర్ఎస్ భరోసా.. రైతన్నతో కలిసి రణం

## -నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

*నర్సంపేట, అక్టోబర్ 17, ప్రభాతవార్త*

పత్తి రైతు గోస కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టడం లేదని రైతన్నల పక్షాన బీఆర్ఎస్ పోరుకు సిద్ధంగా ఉందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ గత 45 రోజులుగా నిత్యం కురుస్తున్న వర్షాలతో తెలంగాణ ప్రాంత రైతాంగ పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారు. వర్షాలతో దాదాపు 70 శాతం దిగుబడి తగ్గింది. 30 శాతం కూడా దిగుబడి వచ్చే గార్యంటీ లేదు. వ్యవసాయ శాఖ అంచనా ప్రకారం ఎకరాకు 8-10 క్వింటాళ్ల పత్తి దిగుబడి రావాల్సి ఉంది. కానీ ఈ సారి ఎకరాకు 2-3 క్వింటాళ్ల వరకే దిగుబడి వస్తుండటంతో రైతులు తీవ్ర దు:ఖంలో ఉన్నారు. పెట్టిన పెట్టుబడిలో 50శాతం పెట్టుబడి చేతికి వచ్చే పరిస్థితి లేదు. పంట నష్టపరిహారం ఇవ్వటానికే డిజిస్టర్ మేనేజ్మెంట్ చట్టంలో ఏ పంట ఐనా అకాల వర్షాలతో, ఇతర ప్రకృతి వైపరిత్యాల వల్ల 33 శాతం మంచి పంట నష్టం జరిగితే చట్టం ప్రకారం రైతు నష్టపరిహారం పొందడానికి అర్హులని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల జీవోలు చెబుతున్నాయి. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పత్తి రైతుల గోసపై ఎందుకు స్పందించడం లేదన్నారు. రాష్ట్రంలో 4376043 ఎకరాల విస్తీర్ణంలో పత్తి పంట సాగు అయినట్టు క్రాఫ్ బుకింగ్ పోర్టల్‌లో వ్యవసాయ శాఖ పొందుపరిచింది. గత ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ధాన్యానికే కాకుండా పత్తికి కూడా క్వింటాళ్‌కు 475 రూపాయల బోనస్ ఇస్తామని మేనిఫెస్టోలో చెప్పింది. వ్యవసాయ శాఖ అంచనా ప్రకారం ఎకరాకు 8 క్వింటాళ్లు వస్తుందని అంచనా వేసింది. 1663 కోట్ల రూపాయలు తెలంగాణ పత్తి రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించాల్సింది. కానీ రాష్ట్రంలో పత్తి అకాల వర్షాలతో పంట దిగుబడి పూర్తిగా పడిపోయింది. పెట్టుబడరులు పూర్తయ్యాయి. నిబంధనల ప్రకారం 33 శాతం పంట నష్టపోయిన నష్టపరిహారం ఇవ్వాలని ఉన్నా 70 శాతం నేడు పంటలు నష్టపోయి ఉన్నాయి. పండినరెండు మూడు క్వింటాళ్లను ప్రైవేటు మార్కెట్‌కు వెల్లితే 6-7 వేల లోపే ధర పలుకుతుండటంతో రైతు నడ్డి మరోమారు విరిచినట్లవుతుంది. పత్తి కొనుగోలు ధరలు నిర్ణయించడం కేంద్ర ప్రభుత్వ పరిధిలోని సీసీఐ పరిధిలో ఉంటుంది. ఇద్దరు కేంద్ర మంత్రులు రాష్ట్రంలో ఉన్నప్పటికి సీసీఐ(కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) ఇప్పటికి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవటం వీరి పనితనానికి నిదర్శనం. రైతుల పట్ల ముఖ్యమంత్రికి, కేంద్రమంత్రులకు ఈ ప్రాంతం నుండి గెలిచిన ప్రజాప్రతినిదులకు ఏ పాటి ప్రేమ ఉందో అర్థం చేసుకోవచ్చు. రాష్ట్రంలోని విస్తీర్ణంలో 1/3వ వంతు పత్తి పంట సాగైంది. పత్తి రైతుల పరిస్థితిపై శాస్త్రీ కోణంలో రిపోర్టులు తెప్పించుకొని ఇప్పటికే సమీక్ష నిర్వహించాల్సింది. భారీ వర్షాలతో ఇటీవల పలు జిల్లాలు అతలాకుతలమయ్యాయి. పత్తి పంట నష్టం మాత్రం ఎక్కడా లెక్కకు రావటం లేదు. నర్సంపేట నియోజకవర్గంలో 54 వేలపై చిలుకు ఎకరాల్లో పత్తి పంట సాగైనట్టు వ్యవసాయ శాఖ రిపోర్టు చేసింది. వ్యవసాయ శాఖ దిగుబడి అంచనా లెక్కల ప్రకారం నాలుగు లక్షల34 వేల క్వింటాళ్ల పైచిలుకు దిగుబడి వస్తుందని అంచనా వేసింది. దీని ప్రకారం కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం సుమారు 21 కోట్ల బోనస్ ఇవ్వాలి. కానీ అకాల వర్షాలతో పంట చేతికి రాలేదు. నియోజకవర్గంలోని 179 గ్రామ పంచాయతీలలో ఏ గ్రామంలో ఏ పార్టీ రైతు దగ్గరకు వెళ్లి సర్వే చేసిన వ్యవసాయ శాఖ అంచనా వేసిన దిగుబడిలో 70 శాతం తక్కువగా దిగుబడి వచ్చింది. అంటే గత జీవోల ప్రకారం పంట నష్టపరిహారాన్ని పొందేందుకు ప్రతి రైతుకు అర్హత ఉంది. కానీ ప్రభుత్వం సోయి తప్పి మొద్దు నిద్రలో ఉంది. రైతుల సమస్యలు విస్మరించి రాజకీయాలనే పరమావధిగా ముందుకెల్తుంది. నడ్డి విరిగిన రైతన్నను పట్టించుకున్న పాపాన పోవల్లేదు. పంట దిగుబడి వచ్చిన చోట ఎకరాకు 475 రూపాయల బోనస్ చెల్లించాలి. పంట రాలేదు. కాబట్టి గతంలో నష్టపరిహారం ఇచ్చిన విధంగా నర్సంపేట నియోజకవర్గంలో నేడు 54 వేల ఎకరాల పత్తి పంట నాశనం ఐనందున 54 కోట్ల నష్టపరిహారాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం. కానీ ఎక్కడా ముఖ్యమంత్రి స్థాయి నుండి ఎమ్మెల్యే వరకు ఏ ప్రజాప్రతినిధి అటువైపు ఆలోచన చేయటం లేదు. కనీసం సమీక్ష జరపడం లేదు. ఇప్పటికీ సీసీఐ కేంద్రాలు ప్రారంభించకపోవటం వల్ల వచ్చిన కాస్త దిగుబడి కూడా ప్రైవేటు వ్యాపారులకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వస్తుంది. సీసీఐ కొనుగోలు కేంద్రాల వద్ద అమ్ముకుంటే రైతులకు 7500 మద్దతు ధర పొందే అవకాశం ఉంది. సీసీఐ కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో ప్రైవేటు మార్కెట్‌లో 6-7 వేల ధరకే అమ్ముకొని రైతులు నష్టపోతున్నారు. రైతు ఇంత తీవ్రంగా నష్టపోతుంటే ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రజాప్రతినిదుల నుండి కనీసం ఎటువంటి సమీక్ష లేదు. రైతులకు ఖచ్చితంగా నష్టపరిహారాన్ని చెల్లించాలని దీనిపై రైతుల పక్షాన సంబంధిత అధికారులకు వినతిపత్రాలు అందజేస్తాం. రైతులు సైతం పోరాటాలకు సిద్ధమవుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించాలని రైతులు బీఆర్ఎస్ పార్టీ పక్షానా డిమాండ్ చేస్తున్నారు.



## దళితులపై దాడులకు పాల్పడిన వ్యక్తులపై అట్రాసిటీ యాక్ట్ నమోదు చేయాలి

*నర్సంపేట, అక్టోబర్ 17, ప్రభాతవార్త*

ఉప్పరపల్లి కన్నారావుపేట దళితులపై దాడులకు పాల్పడిన వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ నమోదు చేయాలని ఎమ్మార్పిఎస్ జాతీయ ప్రతినిధి మహాజన సోషలిస్ట్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు దళిత రత్న కల్లపెల్లి ప్రణయ్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సీనియర్ సిటిజన్ గ్రౌండ్ దళితుల అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశాన్ని ఉద్దేశించి దళితరత్న కళ్లెపల్లి ప్రణయ్‌దీప్ ఎంఆర్‌పిఎస్ జాతీయ ప్రతినిధి మహాజన సోషలిస్ట్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు సమావేశం ఉద్దేశించి మాట్లాడుతూ ఇటీవల నర్సంపేట నియోజకవర్గంలోని చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన జన్ను స్వరూప ఏర్పాటు చేసుకొని చిరు వ్యాపారం చేసుకుంటున్న జీవనం సాగిస్తున్న క్రమంలో కట్కూరి రాజిరెడ్డి తన స్వంత ట్రాకర్ట్‌తో మొరం లోడుతో వెళ్తున్న క్రమంలో డబ్బా పక్కనుండి వెళ్తుండగా డబ్బాలు డీకొట్టడం జరిగింది. దానికి డబ్బా పగులగా అట్టి విషయంపై ఇరువురు పెద్ద మనుషులు సమక్షంలో డబ్బా నష్టపరిహారంగా 2500 చెల్లించాలని పెద్దలు చెప్పగా మధ్యవర్తిగా నమిండ్ల అనిల్ ఉండగా నెల రోజులుగా ఫోన్లు చేస్తుంటే ఎత్తగ పోగా ఆ తరువాత జన్ను స్వరూప నమిండ్ల అనిల్ కలిసి మర్యాదపూర్వకంగా రాజిరెడ్డి ఇంటికి పోగా డబ్బుల కోసం మా ఇంటికి వచ్చే దమ్ము మీకుందారా అంటూ అసభ్యపదజాలంతో చెప్పుతు కొట్టారని ఈ విషయంపై గ్రామపంచాయతీ వద్ద మాట్లాడుతుకుంటున్న క్రమంలో దౌర్జన్యంగా మళ్లీ అసభ్య పదజాలంతో గల్లా పట్టి విపరీతంగా కొట్టారు. దాడి చేసిన వారు కట్కూరి రాజిరెడ్డి, వట్టే రవికిరణ్‌రెడ్డి, వడ్డే శ్రీనివాస్‌రెడ్డి, దోనకొండ కర్ణాకర్‌రెడ్డి, వీందరు అనిల్‌ను విపరీతంగా కొట్టి దాడి చేయడం జరిగింది. ఎప్పటికైనా చంపుతామని ఆయుధాలతో వెంటాడుతూ బెదిరిస్తున్నారు. అందులో ప్రధానంగా రాజిరెడ్డి గతంలో మంద మధూకర్ దళితుని మాదిగ వాడలోకి పోయి మధూకర్ విపరీతంగా రాళ్లతో దాడి చేయడం జరిగిందన్నారు. నల్లబెల్లి మండలంలోని కన్నారావుపేట గ్రామంలో కలకోటి గణేష్, కలకోటి అశోక్, కలకోటి రాజేష్ సూరమ్మ పద్మలు దసరా పండుగ సందర్భంగా డప్పు కొట్టుకుంటూ జమ్మిచెట్టు క్రమంలో కన్నారావుపేట గ్రామ శివారు పోచమ్మ గుడి దగ్గర గల సీసీ రోడ్డు మీద డప్పులు కొట్టుకుంటూ నిలబడిన దళిత మాదిగ యువకులపై అకారణంగా రాడుతో పనుల తరుణ్ పసుల సహదేవ్‌యావులు అసభ్య పదజాలంతో కులం పేరుతో బూతులు తిడుతూ రాడుతో దాడి చేయగా గణేష్‌లకు తలపై ఎడమ వైపు భాగంలో దెబ్బతగిలింది. అశోక్‌కు ఎడమ భుజంపై దెబ్బల గాయాం అయింది. గణేష్‌కు దెబ్బలు బాగా తగిలాయి. సూరమ్మ పద్మలను మాదిగ లంజల్లారా అంటూ నానా బూతులు తిట్టినారు. దాడి చేసిన వారు ఉప్పరపల్లి కన్నారావుపేట గ్రామాలలో దళిత మాదిగలపై దాడికి పాల్పడిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి యాక్టు కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈగ్రామాలకు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా సీపీకి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు ఈ గ్రామాలలో ప్రత్యేక అవగాహన క్యాంపులు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్‌కి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు, సిద్దు, అనిల్‌కమల్, నరేష్, దినేష్, తదితరులు పాల్గొన్నారు.






నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట,

## మహిళల చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి

### -ఐద్వా జిల్లా కార్యదర్శి నలిగంటి రత్నమాల

*నర్సంపేట, అక్టోబర్ 17, ప్రభాతవార్త*

దేశంలో రాష్ట్రంలో మహిళల కోసం ఏర్పాటు చేసినటువంటి చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని ఐద్వా జిల్లా కార్యదర్శి నలిగంటి రత్నమాల డిమాండ్ చేశారు. నర్సంపేట పట్టణ మహాసభ పట్టణ నాయకురాలు బిట్ర స్వప్న అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన నలిగంటి రత్నమాల మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సాధికారత




పేరిట అనేక వాగ్ధానాలు చేసి వాటి అమలులో విఫలమయ్యారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మనువాద భావాజాలంతో మహిళా హక్కులను కాలరాస్తుందని అన్నారు. సమాజంలో మహిళలకు రాజకీయ సామాజిక తమ వంతు పాత్ర పోషించినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని అన్నారు. దేశవ్యాప్తంగా మహిళలపై హింస తీవ్రంగా పెరుగుతుంటే వాటిని అరికట్టాల్సినటువంటి ప్రభుత్వాలు రక్షణ చట్లాను తీసుకొచ్చి వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ఆ చట్టాలను వివరిస్తున్నారని విమర్శించారు. దేశవ్యాప్తంగా ఉన్న మహిళలు అందరినీ ఐక్యం చేసి మహిళా హక్కులే మానవ హక్కులని ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. మహిళా హక్కుల కోసం, వారి సమస్యలన పరిష్కారం కోసం మహిళలు అందరూ పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు గుజ్జుల ఉమా, పట్టణ నాయకులు ఎండి ఫరీదా, ఉదయగిరి నాగమణి, తాళ్లపెల్లి ప్రవళిక, లక్ష్మీ, పాశం శ్రీలత, జెట్టి విజయలక్ష్మీ, శీలం యాకలక్ష్మీ, ఇప్ప సమత, సరిత, మౌనిక, ప్రియాంక తదితరులుపాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలి

*దుగ్గొండి, అక్టోబర్ 17, ప్రభాతవార్త*

విద్యార్థులు చదువులతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని మండల విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో గురువారం ఉత్సవ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. కష్టపడి ఇష్టంతో చదివితే అనుకున్న గమ్యం నెరవేరుస్తారన్నారు. అనంతరం సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులు జిల్లా స్థాయిలో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎలుగొండ రామస్వామి, విజయలక్ష్మి, శ్రీనివాస్‌లు తదితరులు పాల్గొన్నారు.



# నడిరోడ్డే గోవులకు గోశాల రహదారులే వాటికి అడ్డా





పరకాల,ప్రభాతవార్త:

పరకాల పట్టణంలో జన్నెకిడిసిన గోవుల సంఖ్య రోజు రోజుకు పెరిగి పోతున్నది. ఆ పశువులకు ప్రధాన రహదారులే గోశాలగా మారి పోతున్నది. సాయంత్రం అయిందంటే చాటు రహదారులపై బైఠాయిస్తున్నాయి. సదరు గోవుల యజమానులు వాటిని పెంచడం ఫ్యాషన్ మలుచుకున్నారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.ఉదయమే వాటి నుండి వచ్చే పాలను పిండుకొని దర్జాగా రోడ్డు మీదకు వదిలేస్తున్నారు.దీంతో రహదారులపై వాహనదారులు నరకయాతన అనుభవించాల్సిన దర్భర పరిస్తితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వాటిని నియంత్రించాల్సిన పురపాలక సంఘం నిమ్మకు నీరెత్తనట్టు వ్యవహరించడం పట్ల పలు రకాల ఆరోపణలు వినవస్తున్నాయి.గతంలో ఒక సారి రోడ్లపై సంచరించే గోవులను పట్టణ శివారులోని పైడిపల్లి తాటి వనం వరకు తరిమేశారు.దాంతో పని అయిపోయినట్లుగా చేతులు దులుపుకుంటున్నారు.తదనంతరం యధాస్తితి పునరావృతం కావడంతో రెండో సారి సదరు యజమానులకు నోటీసులు జారీ చేసినా కుక్క తోక వంకరే అన్న చందంగా గోవులను రోడ్డు మీదకు వదిలేస్తున్నారు.ఆ గోవులను రహదారులపై మొబైల్ స్పీడ్ బ్రేకర్లు పరిణమిస్తున్నాయి.కొందరు అతి వేగంగా వచ్చే వాహనదారులు బ్యాలెన్స్ అదుపు తప్పి పడిపోతున్నారు.ఇంత తతంగం జరుగుతున్నా నియంత్రణ చర్యలు తీసుకోవాల్సిన అధికారుల్లో మాత్రం చలనం లేకపోవడం విడ్డూరమని పలువరు విమర్శిస్తున్నారు.నడిరోడ్డుపై సంచరించే గోవులను బంజరుదొడ్డికి తరలించాలని స్థానికులు,పలువురు వాహన ప్రయాణీకులు డిమండ్ చేస్తున్నారు.

# ఓంకార్ స్ఫూర్తితో రైతాంగ ఉద్యమాలు నిర్మించాలి

-సామాజిక ఉద్యమ నాయకుడు సోమ రామ్మూర్తి



**ప్రభాతవార్త- బాలసముద్రం:** భూస్వామ్య శక్తుల ఆగడాలపై మడమ తిప్పని పోరాట సాగించినారు ఆ పోరాటంలో భూస్వాములు భూములను పేద ప్రజలకు పంచడంలో ప్రముఖ పాత్ర పోషించిన మద్దికాయల ఓంకార్ అని సామాజిక ఉద్యమ నాయకుడు సోమ రామ్మూర్తి అన్నారు. గురువారం తెలంగాణ రైతు సంఘం కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా తెలంగాణ రైతు సంఘం కార్యాలయం అబ్బానుకుంటలో ఓంకార్ 16వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి సోమ రామ్మూర్తి మాట్లాడుతూ ఓంకార్ తెలంగాణ రైతన్న సాయుద పోరాటంలో చురుకుగా పాల్గొని భూస్వాములు వ్యవసాయ భూములను ఆక్రమించుకొని వారి యొక్క స్వాధీనంలో ఉంచుకున్న వందల ఎకరాలను, ఫారెస్ట్ భూములను రైతుల కూలీలకు వేల ఎకరాలు పంచి దేశ ప్రజలకు ఆహారాన్ని అందించే విధంగా భూములకు కరెంటు సౌకర్యాలు ఏర్పాటు చేసి మూడు పంటలు పండే విధంగా చదనుపరుచుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించి పంటలు పండించి దేశ ప్రజలకు ఆహారాన్ని అందిస్తున్నారు. అట్టి భూములను రైతుల నుండి లాక్కొని బడా పెట్టుబడిదారి కంపెనీలకు అప్పజెప్పే విధంగా ఇప్పటి ప్రభుత్వాలు చూస్తున్నావి ఇట్టి భూములు రైతుల చేతిలోనే ఉండాలంటే ఓంకార్ చూపిన రైతాంగ పోరాట ఉద్యమాన్ని మరోసారి రైతుల భూములు కాపాడుకునే విధంగా పోరాటం చేయవలసిన అవసరం ముందుకు వచ్చిందని ఈ సందర్భంగా సోమరామ్మూర్తి రైతాంగానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఊరటి అంశాలరెడ్డి, జిల్లా కోశాధికారి సిరుల రవీందర్, ఏఐకేఎఫ్ జిల్లా నాయకులు ఐతం నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక లారీ కిందపడి వ్యక్తి దుర్మరణం

-మరొక వ్యక్తికి తీవ్ర గాయాలు...



**మహాదేవపూర్(కాటారం), అక్టోబర్ 17, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి మహాదేవపూర్ మండల బెగ్లూరు గ్రామానికి చెందిన దోమల రమేష్(30), ముల్కల లక్ష్మీనారాయణ అనే ఇద్దరు కలిసి పొలం వద్దకు వెళ్దామని తన ద్విచక్ర బైక్‌పై వెళ్తుండగా మార్గమధ్యంలో మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఎల్అండ్‌టీ రోడ్డు వద్దకు రాగానే అప్పుడే సూరారం వైపు నుండి కుదురుపల్లి వైపు వెళ్తున్న ఇసుక లారీ నెంబరన టిఎస్ 16యుడి 1899 గల దానిని లారీ డ్రైవర్ అతివేగంగా నడిపి బైక్‌ను ఢీకొట్టగా దోమల రమేష్ లారీ ముందు టైరు కిందపడి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. బైక్ వెనకాల కూర్చున్న ముల్కల లక్ష్మీనారాయణ తలకు దెబ్బలు తగలగా మహాదేవపూర్ హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. మృతుని భార్య దోమల జ్యోతి ఫిర్యాదు మేరకు మహాదేవపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మహాదేవపూర్ పోలీసులు తెలిపారు.

# పర్వతగిరి జడ్పీహెచ్ఎస్‌లో కళా ఉత్సవ్ పోటీలు

**పర్వతగిరి, అక్టోబర్ 17, ప్రభాతవార్త** స్థానిక జడ్పీహెచ్ఎస్ పర్వతగిరి పాఠశాలలో మండల స్థాయి కళా ఉత్సవ్ పోటీలు నిర్వహించారు. నాటికలు వాయిద్య పరికరాలు, నృత్యాలు, చిత్రలేఖనం, నాటికలు గాత్ర సంగీతం, కథలు చెప్పడం అనే ఆరు అంశాలలో పోటీలు నిర్వహించి విజేతలను బిర్లా ఓపెన్ మైండ్ పాఠశాల. వరంగల్‌లో జరిగే జిల్లా స్థాయి పోటీలకు ఎన్నిక చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి జి.లింగారెడ్డి మాట్లాడుతూ విద్యార్థి విద్యార్థులు మంచి కళలను ప్రదర్శించారని జిల్లా స్థాయిలో ఇంకా మెరుగైన ప్రదర్శన చేసి జిల్లా స్థాయిలో ప్రతిభ చూపాలని కోరారు. ఈ సమావేశానికి అధ్యక్షులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక రమేష్‌బాబు, కొంకపాక కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బిక్షపతి, కోఆర్డినేటర్ డా.ఎం.భాస్కర్, జయరాజు, న్యాయ నిర్ణేతలుగా ఈ శాంతికిరణ్‌మేడం, తిరుమల మేడం, రాధకృష్ణమూర్తి, సుభాషిని మేడం, లలితాదేవి, జి.కిషన్, జి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# గన్ను లక్ష్మికి నివాళ్లర్పించిన తెలంగాణ ఉద్యమకారుడు కొమురయ్య



**శాయంపేట, అక్టోబర్ 17, ప్రభాతవార్త** శాయంపేట మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు గన్ను సంతోష్‌కుమార్ తల్లి గన్ను ధనలక్ష్మి గత కొంతకాలంగా అనారోగ్యానికి గురై బుధవారం పరమ పదించారు. విషయం తెలుసుకున్న తెలంగాణ తొలి ఉద్యమకారుడు దామెరకొండ కొమురయ్య గన్ను సంతోష్ కుమార్ కుటుంబాన్ని పరామర్శించారు. ప్రగాడ సానుభూతి తెలిపారు. అనంతరం మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు.

# ఘనంగా మహర్షి వాల్మికి జయంతి

ప్రభాతవార్త- సుబేదారి:



మహర్షి వాల్మీకి జయంతిని హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహర్షి వాల్మీకి చిత్రపటానికి జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ వాల్మీకి గొప్ప మహర్షి అని పేర్కొన్నారు. రామాయణాన్ని రచించిన మహాముని వాల్మికి అని అన్నారు. మహర్షి వాల్మికి ఆచరించిన ఆదర్శాలను మనం ఆచరించాలన్నారు. అదేవిధంగా ఈ సమావేశంలో బోయ వాల్మిక సంఘం నాయకులు అడిగిన అంశాలపై అదనపు కలెక్టర్ స్పందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దామాషా ప్రకారం వర్తించే విధంగా కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి రామ్‌రెడ్డి, జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ చంద్రశేఖర్, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, ఇతర జిల్లా అధికారులతోపాటు బోయ వాల్మికి సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు భోగి కృష్ణమూర్తి, జిల్లా అద్యక్షుడు నిగ్గుల వెంకటప్రసాద్, సంఘం నాయకులు పాల్గొన్నారు.

## జయశంకర్ వార్త

జయశంకర్ భూపాలపల్లి,భూపాలపల్లి రూరల్,మల్హార్‌రావు,రేగొండ

# బేస్మెంట్ కుంగిన జంగేడు పశువైద్యశాల

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 17, ప్రభాతవార్త



భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఏకైక పశు వైద్య శాల 2019లో 6.5 లక్షలతో నిర్మించబడింది. పశు వైద్యశాలకు వెంబడి ఉన్న సైడ్ సైడ్ డ్రైనేజీ గత వర్షాలకు పశు వైద్యశాల నుండి సుమారు 100 మీటర్ల వరకు డ్రైనేజీ కొట్టుకుపోవడంతో జంగేడు లోని పశువైద్యశాల బేస్మెంట్ కుంగుబాటు జరిగింది. అధికారులు స్పందించకపోతే బిల్డింగ్ రూమ్ మొత్తం కూలిపోయే అవకాశం ఉందని పశు వైద్యశాలకు వచ్చే ప్రజలు తెలుపుతున్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 17, ప్రభాతవార్త




రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో భూపాలపలిలన జయశంకర్ జిల్లా కేంద్రంలో గురువారం వీళ్లకు సంబంధించిన 11 మండలాల ఎస్సీ సెల్ మండల అధ్యక్షుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎన్నికలలో ఎస్సీ సెగ్మెంట్ ఉన్న ప్రతి గ్రామాలలో పోటీ చేసి ఎక్కువ మొత్తంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని సమావేశంలో చర్చించుకున్నారు. అనంతరం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ దండు రమేష్, భూపాలపల్లి ఎస్సీ సెల్ టౌన్ అధ్యక్షుడు బౌత్ రమేష్, మిగతా మండలాల ఎస్సీ సెల్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# చిన్ననాటి స్నేహితుని కుటుంబానికి చేయూత

-రూ. 15వేల ఆర్థిక సాయం

**గణపురం, అక్టోబర్ 17, ప్రభాతవార్త** మండలంలోని ధర్మారావుపేట గ్రామానికి చెందిన గాజ రమేష్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా అతనితో కలిసి చదువుకున్న పదవ తరగతి చిన్ననాటి స్నేహితులు రూ. 15 వేల ఆర్థిక సాయాన్ని గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శనిగరపు రాజేందర్ తిక్క సంపత్ దూడపాక శ్రీనివాస్ ఎండి మహబూబ్ పసునూటి మహేందర్ భూక్య హరిలాల్ కుక్క మూడి రమేష్ ఆకుల సంపత్ వీరగోని రాజు పెండెల జితేందర్ చేకూరి అశోక్ శ్రీరామ్ వేణు తిప్పని విష్ణు కొడారి దేవేందర్ పిల్లి రాజేంద్రప్రసాద్ నల్లెల తిరుపతి నల్లగొండ రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీగా నర్సిరెడ్డిని గెలిపించాలి

### -టి ఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి

మరిపెడ.అక్టోబర్10,ప్రభాతవార్త: ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో, విద్యారంగ అభివృద్ధిలో నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి కృషి ఎంతో ఉందని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి అన్నారు. గురువారం మండలంలో ఎమ్మెల్సీ ఓటు నమోదు, ప్రచార కార్యక్రమంలో భాగంగా గురుకులాలు, కళాశాలలు పలు ఉన్నత పాఠశాలలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్థానిక సీతరాంపురం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి చట్టసభల్లో ఉపాధ్యాయ ప్రతినిధిగా ఉంటూ ఉపాధ్యాయులు బదిలీలు, పదోన్నతులు కావడంలో క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. అదేవిధంగా కేజిబివి పాఠశాలలు ఆదర్శ పాఠశాలలు, గురుకుల పాఠశాలలో నెలకొన్న పలు సమస్యల పట్ల స్పందించి ప్రశ్నించే గొంతుకగా ఉంటూ వాటి పరిష్కారానికి కృషిచేశారన్నారు. ప్రభుత్వాలు ఏవైనా ఉపాధ్యాయులకు నోట్లో నాలుకగా ఉంటూ ఏ సమస్య వచ్చినా వారికి అండగా నర్సిరెడ్డి నిలిచారని, ప్రభుత్వం ఇస్తున్న వేతనాన్ని కూడా సంఘానికే కేటాయించి కేవలం తన ఉపాధ్యాయ పెన్షన్‌తో మాత్రమే జీవితాన్ని కొనసాగిస్తూ నేటి సమాజానికి ఆదర్శంగా నిలిచారన్నారు. రానున్న ఎన్నికల్లో తిరిగి ఎమ్మెల్సీగా అలుగుబెల్లి నర్సిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి యాకుబ్, కార్యదర్శి నందిగామ జనార్ధనాచారి, గోవర్ధన్, ప్రభాకర్, శ్రీనివాసరావు, యాకయ్య, నాగరాజు, మంగు, దేవ్ల తదితరులు పాల్గొన్నారు.



## నేటి యువతకు ఆదర్శమూర్తి సోయాబుల్లాఖాన్

మరిపెడ,అక్టోబర్17,ప్రభాతవార్త: నేటి యువతరానికి ఆదర్శమూర్తిగా కలాం యోధుడు సోయాబుల్లాఖాన్ నిలిచారని మరిపెడ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఎం.డి రియాజ్‌పాషా,



టియుడబ్ల్యూజె ఐజెయు అధ్యక్షుడు ఎస్.కె సత్తార్‌పాషా అన్నారు. గురువారం కలాం యోధుడు సోయాబుల్లాఖాన్ 104వ జయంతిని పురస్కరించుకొని స్థానిక విశ్రాంతి భవనంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి జర్నలిస్టులకు ఆదర్శంగా నిలుస్తూ ఎంతోమంది జర్నలిస్టులకు జీవనోపాధి కల్పించారన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచేవారే జర్నలిస్టులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె ఐజెయు నాయకులు అక్తర్‌పాషా, ప్రెస్‌క్లబ్ మండల ఉపాధ్యక్షుడు బి.నాగేందర్, రాజేష్, గోవర్ధన్, శ్రీను, సతీష్, వెంకన్న, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొమురంభీం వర్ధంతి వేడుకలు

బయ్యారం,అక్టోబర్17,ప్రభాతవార్త: కొమురంభీం 84వ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం గంధంపల్లి, కొత్తపేట గ్రామపంచాయతీ పరిధిలో కోమురంభీ వర్ధంతి వేడుకలను



ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్ మాట్లాడుతూ కొమురంభీం జల్, జంగిల్,జమిన్ నినాదంతో ఆదివాసులను ఐక్యం చేసి పోరాటం చేసిన మహనీయుడని కొనియాడారు. వారి ఆశయాలను ఆదర్శప్రాయమని నేటి యువత వారి ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామచంద్రయ్య, రామ్మూర్తి, రాంబాబు, బొమ్మగంటి రాంబాబు, సురేష్, సాయి, వీరభద్రం, రామయ్య, నాగేశ్వర్‌రావు, వీరస్వామి, వెంకటేష్, సారయ్య, బాయమ్మ, స్వరూప, శ్రీను, రామయ్య, సతీష్, బాలరాజు, రాజు, రమేష్, వీరెంకుల్ తదితరులు పాల్గొన్నారు.


## గోండుజాతి ఆణిముత్యం కొమురంభీం

### -ఘనంగా కొమురంభీం వర్ధంతి

### -గుగులోతు కిషన్‌నాయక్

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,అక్టోబర్17,ప్రభాతవార్త: గోండుజాతి ఆణిముత్యం కోమురంభీం అని గిరిజన సామాజిక చైతన్య వేధిక వ్యవస్థాపక అధ్యక్షుడు గుగులోతు కిషన్‌నాయక్ అన్నారు. కోమురంభీం 84వ వర్ధంతి సందర్భంగా గురువారం స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్ననాటి నుండే నిజాం నవాబు సాగించిన దోపిడి దౌర్జన్యాలను ప్రశ్నిస్తూ అటవీ సిబ్బంది అరాచకాలను ఎండగట్టేలా 12గుడెంలను ఏకం చేసి పోరాటాన్ని సాగించిన వీరుడని కొనియాడారు. జల్, జంగిల్, జమీన్ నినాదాన్ని ఆయుధంగా చేసుకొని ఆదివాసిలకు బాసటగా నిలుస్తూ నిత్యం వారి అభివృద్ధికి కృషిచేశాడన్నారు. కోమురంభీం పోరాటాన్ని చూసి నిజాం ప్రభుత్వం దిగొచ్చి జల్, జంగిల్, జమిన్‌పై హక్కులు కల్పించాయని నేటి ప్రభుత్వాలు ఈ హక్కులను కాలరాస్తున్నాయన్నారు. పొడుచేసుకుంటున్న ప్రతి ఆదివాసి కుటుంబానికి హక్కు పత్రాలు అందించాలని ఆదివాసిలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉడ్డెల రామ్మూర్తి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.






# మహబూబాబాద్ వార్త

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం**

## కలెక్టరేట్‌లో వాల్మీకి జయంతి వేడుకలు

మహబూబాబాద్,అక్టోబర్17,ప్రభాతవార్త: జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో



గురువారం మహర్శి వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ హాజరై వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ ఆఫిసర్ నర్సింహస్వామి, జెడ్పి సీఈవో పురుషోత్తం, డిడి గ్రౌండ్ వాటర్ వి.సురేష్, డిఎఫ్ఓ వీరన్న, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మదన్‌గోపాల్, బాలకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై దాడులు

### -ఎస్సై సతీష్‌కుమార్‌గౌడ్

మరిపెడ,అక్టోబర్17,ప్రభాతవార్త: గుడుంబా తయారుచేసినా, విక్రయించినా వారిపై ఉక్కుపాదం మోపుతామని ఎస్సై సతీష్‌కుమార్‌గౌడ్ అన్నారు. గురువారం మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్‌కేకన్ ఆదేశాల మేరకు గాలివారిగూడెం శివారు టిలావతి తండాలో మరిపెడ సిఐ రాజ్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 300లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి 20లీటర్ల గుడుంబాను స్వాదీనం చేసుకొని బాద్యులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు మార్గాలను ఎంచుకోకుండా మంచి మార్గాలను ఎంచుకొన్ని ఉన్నత శిఖరాలను



అదిరోహించాలని తెలిపారు. గుడుంబా రక్కసికి బానిసై తమ నిండు ప్రాణాలను బలితీసుకోవద్దని సూచించారు. ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది కైలాసం, వెంకన్న, ఉమాశంకర్, చంటి, స్వామి, రమేష్, నరేష్, రాధిక తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా తయారు చేస్తే కఠిన చర్యలు

మహబూబాబాద్ టౌన్,అక్టోబర్17,ప్రభాతవార్త: గుడుంబా తయారుచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రూరల్ ఎస్సై దీపిక అన్నారు. జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ ఆదేశాల మేరకు గురువారం మండలంలోని కొమ్ముగూడెం తండాలో గుడుంబా స్తావరాలపై దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ దాడుల్లో 20లీటర్ల గుడుంబా, 50కేజిల బెల్లం, 30కేజిల పటికను స్వాదీనం చేసుకొని 80లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు. అనంతరం గడుంబా వలన కలిగే నష్టాలను గ్రామస్థులకు వివరించారు. ఈ దాడుల్లో ఏఎస్సై సూరయ్య, హెడ్‌కానిస్టేబుల్ రాజగోపాల్‌రెడ్డి, కానిస్టేబుళ్లు రాందాస్, అశోక్, రాజు, కిషన్, నాగరాజు, ఉమ, హైమ పాల్గొన్నారు.



## మాకు ఏ వర్గం లేదు,పార్టీయే మా బలం



**నెల్లికుదురు,అక్టోబర్ 17,ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్న మాకు ఏ వర్గం లేదని,కాంగ్రెస్ పార్టీయే మాకు బలం,బలగమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు అన్నారు.గురువారం స్థానిక విశ్రాంతి భవనంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్‌గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవరెడ్డితో కలిసి మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీలో మాకు ఏలాంటి వర్గాలు లేవని,కానీ ఎమ్మెల్యే మురళినాయక్ కొంతమంది చెప్పుడు మాటలతో పార్టీకోసం శ్రమించిన వారిని పక్కనపెట్టి,వేర్వురు పార్టీలనుండి వచ్చిన వారికి ప్రాధాన్యత ఇస్తూ ఇటీవల వేసిన బొరుపంపుల్లో కానీ,వరుద సహాయక కార్యక్రమాల్లోకానీ,ఇందిరమ్మ కమిటీల్లో కానీ కాంగ్రెస్ జెండా మోసిన కాంగ్రెస్ సైనికులను తొక్కాలని చూస్తె చూస్తు ఊరుకోం అన్నారు.ఎమ్మెల్యేగారు మీకు మేము వ్యతిరేఖం కాదు,మాలో తప్పుంటే నిలదీయ్యండి,కాంగ్రెస్ జెండాను మోస్తున్న మాకు అవమానం జరిగితే మీమ్మల్ని కాదు ఎవ్వరినైనా అడిగే హాక్కు మాకుంది.కాంగ్రెస్‌లో ప్రతి ఒక్కర్ని కలుపుకుని పొండి పనిచేయండి,మీవెనుక అందరం ఉంటాం,అంతేకానీ కొందర్ని టార్గెట్ చేసి ఎదో చేయాలని చూస్తె మాత్రం మేము తరమికొడుతాం,కలుపుకుంటే కలిసివస్తాం,అంతేకానీ కాంగ్రెస్ పార్టీకి,కార్యకర్తకు నష్టం వాటిల్లితే ఉరుకోమని,ఇప్పటికైనా చెప్పుడు మాటలు వినకుండా మీపద్దతి మార్చుకుని అందర్ని కలుపుకుని పోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా స్దావరాలపై పోలీసుల దాడులు





**నెల్లికుదురు,అక్టోబర్ 17, ప్రభాతవార్త**

మండలంలోని హానుమాన్ నగర్ తండ శివారు భూక్య ధాన్యతండ,ఉమ్మడి మండలంలోని మీఠ్యాతండ శివారు పంతులు తండాల్లో గురువారం స్థానిక ఎస్సై చిర్ర రమేష్‌బాబు అధ్వర్యంలో పోలీసులు గుడుంబా శిబిరాలపై దాడులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై విలేకరులతో మాట్లాడుతూ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి...ఎస్పీ ఆదేశాల మేరకు ధాన్యతండాకు చెందిన భూక్య సుగుణ వద్ద 8లీటర్ల గుడుంభా,100లీ బెల్లం పానకం,పంతులు తండాకు చెందిన భూక్య వీర్న వద్ద 6లీ గుడుంభా,50లీ బెల్లం పానకం పట్టుకుని ద్వంసం చేయడంతోపాటు ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఎవ్వరైన చట్టవ్యతిరేఖ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

### నర్సింహులపేటలో..

నర్సింహులపేట ః మండలంలోని రూప్లతండాలో గురువారం పోలీసుల ఆద్వర్యంలో గుడుంబా స్దావరాలపై దాడులు నిర్విహించి గుడుంబాను పట్టుకోవడంతోపాటు పానకాన్ని ద్వంసం చేసినట్లు ఎస్సై సురేష్ తెలిపారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ...నిబంధనల మేరకు ప్రభుత్వం నిషేదించిన నల్లబెల్లం,గుడుంబా విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోలీసులు యాకయ్య,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### దంతాలపల్లిలో.....

దంతాలపల్లి ః మండలంలోని వాల్యతండాలో గురువారం గుడుంబా స్దావరాలపై దాడులు నిర్వహించి 15లీ బెల్లం పానకాన్ని ద్వంసం చేసినట్లు ఎస్సై రాజు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ...చట్టవ్యతిరేఖ కార్యకలాపాలకు పాల్పడితే చట్టరీత్య కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## పనిచేయని నిఘానేత్రాలు

**తొర్రూరు,అక్టోబర్ 17,ప్రభాతవార్త**



పట్టణ కే ంద్రంలోని ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనిచేయడం లేదని సిపిఎమ్ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్,మండల కార్యదర్శి ఎమ్‌డి యాకూబ్ లు అన్నారు.గురువారం వారు మాట్లాడుతూ నేర నియంత్రణ,ట్రాఫిక్ నియంత్రణ కోసం పట్టణ కేంద్రంలోని ప్రధాన కూడలిలలో సీసీ కెమెరాలను సంబంధిత అధికారులు ఏర్పాటు చేసిన కొన్ని రోజులకే అవి పనిచేయకుండా పోయారు కానీ అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు.ఏదైనా ప్రమాదం,నేరం జరిగినప్పుడు సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో ఆధారాలు,సాక్షాలు గుర్తించలేకపోవడం జరుగుతుందని అన్నారు.అదేవిధంగా కొన్ని కేసుల్లో వేగంగా దర్యాప్తు విచారణ సాగడం లేదని,నిందితులను గుర్తించడం కష్టతరంగా మారుతుందని,ఒక నిఘానేత్రం వందమందితో సమానమని తెలిపారు.ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాద సమయంలో సీసీ పుటేట్జ్ కోసం ప్రయత్నించినా ఫలితం లేదని,ఇప ్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కూడలిలలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనిచేసే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సీపిఎమ్ మండల నాయకులు సాంబయ్య,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

**ఓదెల, ప్రభాత వార్త:**

వాల్మీకి మహర్షి జయంతిని పురస్కరించుకోని ఓదెల కోదండ రామాలయం సన్నిధిలో వాల్మీకి బోయ సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... పుట్టను సంస్కృతంలో వల్మీకం అంటారని నుంచి బయటపడ్డ రత్నాకరుడు ఆనాటి నుంచి వాల్మీకి మహర్షిగా మారాడని, అక్షర జ్ఞానం లేని రత్నాకారుడు సంస్కృతంలో రామాయణం అనే మహాకావ్యాన్ని రచించిన గొప్ప వ్యక్తి అని వారు కొనియాడారు. దొంగ నుండి పవిత్ర గ్రంథం అయిన రామాయణాన్ని రచించించిన మహోన్నత వ్యక్తిగా మారాడని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి బోయ సంఘం అధ్యక్షులు బోగే సదానందం, కార్యదర్శి మీనుగు సంతోష్, కోశాధికారి మీనుగు రమేష్, బోగే కుమార్, మండల రాజు, బోగే నవీన్, బోగే కుమారస్వామి, సోగల ప్రవీణ్, బోగే శ్రీనివాస్, మండల శ్రీనివాస్, కుడుదుల సతీష్, మీనుగు రాకేష్, బోగే సాయి, ఉజ్జెతుల అజయ్, బోగే సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## మృతుని కుటుంబాన్ని పరామర్శ

**ఇనుగుర్తి,అక్టోబర్ 17, ప్రభాతవార్త**



మండల కేంద్రానికి చెందిన కొమ్మనబోయిన ఐలయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బిఆర్ఎస్ వర్కింగ్ అధ్యక్షులు బొబ్బిలి మహేందర్‌రెడ్డి మృతుని కుటుంబాన్ని గురువారం పరమార్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపిన అనంతరం 50కేజీల బియ్యంను అందచేశారు.ఈ కార్యక్రమంలో గాడుదుల రాజన్న,గుండెబోయిన కుమారస్వామి,నర్సింగ యాకన్న,చిన్నాల వెంకన్న,గుండబోయిన అశోక్,రాజు,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పొగొట్టుకున్న పొన్లను అందచేత

**నర్సింహులపేట,అక్టోబర్ 17, ప్రభాతవార్త**



ఇటీవల కాలంలో పొగొట్టుకున్న విలువైన ఫోన్లను బాదితులకు అందచేసినట్లు స్దానిక ఎస్సై సురేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మండలంలోని కొంతమంది బాదితులు ఫోన్లను పొగొట్టుకుని పోలీసేష్టేషన్లో ఫిర్యాదు చేయగా,పోలీసులు సిఈఐఅర్ అనే వెబ్‌సైడన ద్వార ఫోన్లను వెతికి గురువారం 5ఫోన్లను అందచేసినట్లు తెలిపారు.కాగ అదునాతన సాంకేతిక పరిజ్ఞానంను ఉపయోగించి ఫోన్లను పట్టుకుని బాదితులకు అందచేయడం పట్ల స్దానిక ఎస్సై సురేష్,పోలీసు విజయ్‌ను పలువురు అభినందిస్తున్నారు.

## అక్రమ ఇసుక డంప్‌ను సీజ్

**చిన్నగూడూరు,అక్టోబర్17,ప్రభాతవార్త**

మండలకేంద్రంలోని స్థానిక రైస్‌మిల్ వెనకాల ఉన్న ఖాళీ స్థలంలో అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంప్‌ను సీజ్‌చేసినట్లు గురువారం తహాశీల్దార్ మహబూబ్‌అలీ తెలిపారు. మొత్తం 6ట్రిప్పుల ఇసుకను సీజ్‌చేసినట్లు వారు తెలిపారు. గ్రామస్థులు మాత్రం 20ట్రిప్పుల ఇసుక డంప్ ఉంటుందని రైస్ మిల్ వెనకాల ఉన్న ఖాళీ స్థలం అక్రమ ఇసుక డంపింగ్‌కు కేంద్రంగా మారిందని ఆరోపిస్తున్నారు.



# పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ కమిటీలు వేయాలి

*గూడూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త*

గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కోసం ఏర్పాటు చేస్తున్న ఇందిరమ్మ కమిటీలను రాజకీయ పార్టీలకు అతీతంగా గ్రామసభలు నిర్వహించి ఏర్పాటు చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్ డిమాండ్ చేసారు. ఈమేరకు పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో గురువారం గూడూరు ఎంపిడిఓ వీరస్వామికి వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ గ్రామాలలో వేస్తున్న ఇందిరమ్మ కమిటీలు కేవలం కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలకే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు ఇచ్చే విధంగా ఏర్పాటు చేస్తున్నారని ఆరోపించారు. నిజమైన నిరుపేదలు ఇందిరమ్మ ఇళ్ల కొరకు లబ్దిదారులు కావాలంటే గ్రామ సభలు నిర్వహించి అర్హులను గుర్తించాలన్నారు. కాని ఈ ప్రభుత్వంలో కేవలం కాంగ్రెస్ కార్యకర్తలతో కమిటీలు వేస్తూ పేద ప్రజలను మోసం చేసే కుట్ర జరుగుతున్నదని ఆరోపించారు. అధికారుల సమక్షంలో గ్రామసభలు నిర్వహించి పార్టీలకు



అతీతంగా కమిటీలు వేయాలని లేకుంటే పెద్దెత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఇవే అంశాలను ఎంపిడిఓకు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రహీంపాషా, కటార్‌సింగ్, ఎల్లయ్య, జివిరెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ ఆధ్వర్యంలో జమ్ముల వర్ధంతి

*గూడూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త*



దివంగత యువజన కాంగ్రెస్ నాయకుడు మండలంలోని బొల్లెపెల్లి గ్రామానికి చెందిన జమ్ముల కృష్ణారెడ్డి వర్ధంతిని గురువారం గూడూరులో కాంగ్రెస్‌పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈమేరకు స్థానిక బస్టాండ్ ప్రాంగణంలో ఉన్న కృష్ణారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణి చేసారు. ఈకార్యక్రమంలో కృష్ణారెడ్డి సతీమణి హేమలత, పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలుతో పాటు చంటి స్వామి, వీరస్వామి, రసూల్, నాగరాజు, లక్ష్మీనారాయణ, రమేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## విలీన సదస్సుకు కార్మికులు తరలిరావాలి

*గూడూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త*

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలను తిప్పికొట్టే లక్ష్యంతో కోట్లాది మంది కార్మికులను ఐక్యం చేసేందుకు ఈనెల 20న హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న సదస్సుకు కార్మికులు పెద్దెత్తున తరలిరావాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొత్తపల్లి రవి, బిళ్లకంటి సూర్యం అన్నారు. దేశవ్యాప్తంగా కార్మికుల హక్కుల కొరకు పోరాడుతున్న టియుసిఐలో ఐఎఫ్‌టియు కార్మిక సంఘాన్ని ఈ సదస్సు సందర్భంగా విలీనం చేస్తున్నట్లు వారు వెల్లడించారు. ఈమేరకు గురువారం గూడూరులో నిర్వహించిన కార్యక్రమంలో సదస్సు వాల్‌పోస్టర్లను, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నలభయ్యేళ్ల విప్లవ పోరాట చరిత్ర కలిగిన ఇఫ్టూను



టియుసిఐలో విలీనం చేయడం ద్వారా వర్గ పోరాటాలను మరింత తీవ్రతరం చేయనున్నట్లు తెలిపారు. సుందరయ్య విజ్ఞాన భవన్‌లో నిర్వహించనున్న ఈ సదస్సును జయప్రదం చేయాలని కోరారు. కార్మిక సంక్షేమానికి సంబంధించి అనేక డిమాండ్లను ఈ సదస్సులో తీర్మానించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పైండ్ల యాకయ్య, ఈరల్లి మల్లేషం, కొమురమల్లు, రాజు, శ్రీను, రంజిత్, నరేష్, వెంకన్న పాల్గొన్నారు.

## గంగారం మండలంలో ఘనంగా కొమురంభీం వర్ధంతి

*గంగారం, అక్టోబర్ 17, ప్రభాతవార్త*



ఆదివాసీ పోరాట యోధుడు కొమురంభీం 84వ వర్ధంతి వేడుకలను మండలంలోని పలు గ్రామాల్లో, కేంద్రాల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని కోమట్లగూడెం గ్రామంలోని కాళోజి గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొమురంభీం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ మండల ఉపాధ్యక్షుడు ఈసం నాగేశ్వర్‌రావు, గ్రంథాలయ వర్కింగ్ ప్రసిడెంట్ దుర్గం ప్రభాకర్, కోదండరామ వైద్య కమిటీ వర్కింగ్ ప్రసిడెంట్ కొండూరి సంతోష్, డైరెక్టర్లు గొగ్గల దిలీప్, విరగని పవన్‌కళ్యాణ్, జోగ శ్రావణ్, గొగ్గల సాయికకుమార్, మేడ రామయశ్వంత్ పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని మడగూడెం గ్రామంలో తుడుందెబ్బ ఆధ్వర్యంలో కొమురంభీం వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కూడలిలో ఆదివాసీ జెండాను ఎగురవేసారు. కొమురంభీం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ మండల అధ్యక్షుడు సువర్ణపాక వెంకటరత్నం, ఆదివాసీ విర్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాప అశోక్, ఉద్యోగుల సంఘం నాయకుడు ధనసరి రామ్మూర్తి, దొర, పటేల్ బీరబోయిన సమ్మయ్య, చందయ్య పాల్గొన్నారు.

## టిపిపిసి అధ్యక్షుడిని కలిసిన మేకల వీరన్న

*కేసముద్రం, అక్టోబర్ 17, ప్రభాతవార్త*



టిపిసిసి అధ్యక్షుడు మహేష కుమార్‌గౌడ్‌ను కేసముద్రం మండలానికి చెందిన పిసిసి ఓబిసి వర్కింగ్ చైర్మన్ మేకల వీరన్నయాదవ్ గురువారం మర్యాద పూర్వకంగా కలిసారు. అనంతరం ఆయన సానిక విలేకరులతో మాట్లాడారు. బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను, సంక్షేమ పథకాలను అందించే విధంగా కృషి చేయాలని టిపిసిసి అధ్యక్షుడు కోరారని తెలిపారు. కాగా మానుకోట డిసిసి పీఠాన్ని ఓబిసి అభ్యర్థికి కేటాయించాలని మహేష్‌కుమార్‌గౌడ్‌కు విన్నవించినట్లు వీరన్నయాదవ్ తెలిపారు.

## గంగారంలో షోయబుల్లాఖాన్ జయంతి

*గంగారం, అక్టోబర్ 17, ప్రభాతవార్త*



గంగారం మండల కేంద్రంలో అక్షర యోధుడు షోయబుల్లాఖాన్ 104వ జయంతిని టియుడబ్ల్యుజె(ఐజెయు) మండలశాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈమేరకు ఆరోజు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో షోయబుల్లాఖాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి జర్నలిస్టులు ఘనంగా నివాళులర్పించారు. కలం పోరులో అమరుడైన షోయాబుల్లాఖాన్ పత్రికా స్వేచ్ఛ, ప్రజాస్వామిక విలువల కోసం, మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడిన ధీరుడని ఈ సందర్భంగా కొనియాడారు. షోయబ్ ఆశయాలు సదా ప్రచారంలో ఉండాలంటే ఆయన స్మారకంగా ప్రతి యేటా ఉత్తమ జర్నలిస్టులుగా గుర్తించిన వారికి ప్రెస్ అకాడమీ తరపున అవార్డు అందజేయాలని కోరారు. ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజె మండల అధ్యక్ష, కార్యదర్శులు బూర్క యాదగిరి, గుండగాని శ్రీధర్, కూనూరి అశోక్, జున్ను దేవేందర్, రాదారపు శేఖర్, గిరిగాని ప్రవీణ్, నెరుగొమ్మల రవి, మాదారపు సంతోష్, గడుదుల అశోక్, గుండగాని రాజు, లతీఫ్, జనగం ముత్తయ్య పాల్గొన్నారు.

## అమ్మవారి పట్టు వస్త్రాల బహుకరణ

*కేసముద్రం, అక్టోబర్ 17, ప్రభాతవార్త*



మండలంలోని కాట్రపల్లి గ్రామంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల నిర్వహణ సందర్భంగా తొమ్మిదిరోజుల పాటు అమ్మవారికి అలంకరించిన పట్టు వస్త్రాలను, పూజా కలశాలను సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్యగౌడ్‌కు ఉత్సవ నిర్వాహకులు గురువారం బహుకరించారు. ఈ సందర్భంగా సమ్మయ్యగౌడ్ మాట్లాడుతూ తనకు దక్కిన ఈ అవకాశానికి తానెంతో ఆనందపడుతున్నానని అన్నారు. పూజా వస్త్రాలు, కలశాలను తనకు అందజేసిన కమిటీ సభ్యులకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సిహెచ్ ప్రశాంత్‌గౌడ్, సురేష్, సంతష్, ప్రణయ్, మహేష్, సందీప్, సాయికుమార్, రాజకుమార్, రాజేంద్రచారి, స్రవంతి, వెంకటేష్, శ్రవణ్ పాల్గొన్నారు.

## గూడూరులో ఓంకార్ వర్ధంతి

*గూడూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త*



తెలంగాణ రైతాంగ పోరాట యోధుడు, ఎంసిపిఐయు వ్యవస్థాపక నేత, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే మద్దికాయల ఓంకార్ 16వ వర్ధంతిని ఎంసిపిఐయు మండలశాఖ ఆధ్వర్యంలో గురువారం గూడూరులో నిర్వహించారు. ఈమేరకు పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఓంకార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అమరజీవి ఓంకార్‌ది నైజాం రజాకార్లు, భూస్వామ్య శక్తుల ఆగడాలపై మడప తిప్పని పోరాటమని, ఆయన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్, బందెల వీరస్వామి, కటకం బుచ్చిరామయ్య, ఈసం రామయ్య, గుండగాని సత్తయ్య, శ్రీరాం, నవీన్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల పెన్నిధిగా నిలిచిన ఓంకార్

*కేసముద్రం, అక్టోబర్ 17, ప్రభాతవార్త*



పేద ప్రజల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిన యోధుడిగా, అసెంబ్లీ టైగర్‌గా పేరు తెచ్చుకున్న మద్దికాయల ఓంకార్ ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడని ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న అన్నారు. ఓంకార్ 16వ వర్ధంతి వేడుక ^లను కేసముద్రంలో గురువారం ఆ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈమేరకు పట్టణంలోని మహాత్మా జ్యోతిరావుపూలే విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఓంకార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఓంకార్ పోషించిన పాత్రను, ఐదు పర్యాయాలు ఎమ్మెల్యేగా అసెంబ్లీలో వ్యవహరించిన తీరును నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు ఎస్‌కె సలీం, దారావత్ రమేస్, వేల్పుల వెంకన్న, సీతారాములు, లకావత్ రవి, ధారావత్ వీరన్న, కరుణాకర్, మల్లయ్య, రాజు, వీరస్వామి, సమ్మయ్య పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి మధుమేహ, బీపీ పరీక్షలు నిర్వహించాలి...

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

30 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరికి మధుమేహ, బీపి పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో ఆరోగ్య కార్యాకలాపాలపై వైద్యాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పోషకాహారలోపం ఉన్న పిల్లలను గుర్తించి వారిని అంగన్వాడి కేంద్రాలలో చేర్పాలని తెలిపారు. అలాంటి చిన్నారుల ఆరోగ్యంపై నిరంతరం పర్యవేక్షణ చేస్తూ పరిపూర్ణ ఆరోగ్య వంతులుగా తయారు చేయాలని సూచించారు. అన్ని ప్రాథమిక, ఉప ఆరోగ్య కేంద్రాల్లో ఆరోగ్య సమితి సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలకు కావాల్సిన సౌకర్యాలు కల్పన గురించి అడిగి తెలుసుకున్నారు. యాస్పిరేషనల్ బ్లాకు మండలాలైన పలిమెల, మహాముత్తారంలలో మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. జిల్లాలో ఏఎన్సీ రిజిస్ట్రేషన్స్ 98శాతం జరుగుతున్నాయని నూరు శాతం చేయాలని పేర్కొన్నారు. ఆరోగ్య సేవల అభివృద్ధి, ఆరోగ్య సదుపాయాల విస్తరణ, టీకాల పంపిణీ, మాతాశిశు సంరక్షణ కార్యక్రమాలు మరియు గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్య శిబిరాల నిర్వహణకు వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా వైద్య సేవల్లో ఎదురవుతున్నా సవాళ్లను అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించడంపై ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ప్రతి ఒక్కరికి సత్వర ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. విద్యా సంస్థలలో ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, నిరంతరం వైద్య సిబ్బందికి శిక్షణ ఇవ్వడం, అత్యవసర చికిత్స సేవలను మరింత మెరుగుపరచడ వంటి అంశాలపై అధికారులు దృష్టి సారించాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ కొమురయ్య, డాక్టర్ రవి రాథోడ్, పిఓలు డాక్టర్ శ్రీదేవి డాక్టర్ ఉమాదేవి, డాక్టర్ ప్రమోద్ కుమార్ పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ ప్రక్రియ వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : భూముల క్రమబద్దీకరణకు సంబంధించి జిల్లాలో దాఖలైన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియకు సంబంధించిన పురోగతిపైన తహసీల్దార్, ఎంపీడీవో, ఇరిగేషన్ సంబంధిత శాఖలకు చెందిన అధికారులతో గురువారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా రివ్యూ నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండలస్థాయిలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ వేగవంతం కావాలన్నారు. మండలానికి ఇచ్చిన యాక్షన్‌ప్లాన్ ప్రకారంగా ఎల్ఆర్ఎస్ ప్రక్రియ జరగాలని, ప్రతీ గ్రామపంచాయతీ వారీగా ఎన్ని అప్లికేషన్‌లు వచ్చాయి, క్షేత్రస్థాయి పరిశీలన తదితర పూర్తి వివరాలు అధికారులు కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించాలన్నారు. తహసీల్దార్, ఎంపీడీవో, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, ఇరిగేషన్ సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. అవసరమైతే మండలస్థాయిలో కూడా హెల్ప్‌లైనన పెట్టుకోవాలన్నారు. సంబంధిత శాఖల అధికారులు ప్రతీరోజు టెలికాన్ఫరెన్స్ పెట్టుకొని ప్రతీ రోజు ఎన్ని అప్లికేషన్‌లు పూర్తి చేశారనే దానిమీద అవగాహన తెచ్చుకోవాలన్నారు. క్షేత్రస్థాయి పరిశీలనకు దరఖాస్తుదారులు ఎవరైతే ముందుకు వస్తారో అలాంటి వారి ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను ముందుగా క్లియర్ చేయాలన్నారు. మండలస్థాయిలో తహసీల్దార్, ఎంపీడీఓ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, పంచాయతీ సెక్రటరీ, ఇరిగేషన్, రెవెన్యూశాఖలకు సంబంధించిన అధికారులు సమన్వయంగా పనిచేసి ప్రతీ అప్లికేషన్‌ను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈసమావేశంలో కలెక్టర్ ఏఓ మన్సూర్, అన్ని మండలాల తహసీల్దార్‌లు, ఎంపీడీవోలు, ఇరిగేషన్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో మోసాలకు పాల్పడితే చర్యలుతప్పవు



### ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

పాలకుర్తి, అక్టోబరు 17 ప్రభాతవార్త : పాలకుర్తి మండలకేంద్రంలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మోసాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని కఠినచర్యలు తప్పవని ఎమ్మెల్యేయశస్వినిరెడ్డి హెచ్చరించారు. పాలకుర్తి సొసైటీ ఆధ్వర్యంలో మల్లంపల్లిలో తొర్రూరు సొసైటీ ఆధ్వర్యంలో తొర్రూరులో ఐకేపీ ఆధ్వర్యంలో అయ్యంగారిపల్లిలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ రైతును రాజును చేయాలన్న ధృఢ సంకల్పంతో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమంకోసం పాటుపడుతుందని తెలిపారు. రైతు పండించిన ధాన్యానికి మద్దతు ధర ఇవ్వడంతోపాటు సన్న ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందించి రైతు పక్షపాతిగా సీఎం రేవంత్‌రెడ్డిన రైతులకు అండగా నిలిచారన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యానికి సరైన మద్దతు ధర ఉంటుందని అన్నారు. నాణ్యత లోపం పేరుతో రైతులను మోసం చేస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. తేమశాతం 17వరకు ఉండాలని కళ్లాల వద్దే ధాన్యాన్ని ఆరబెట్టి తూర్పారబట్టి కొనుగోలుకేంద్రాలకు తీసుకరావాలని రైతులకు సూచించారు. కాంటా అయిన 48గంటల్లోనే రైతుల కాతాల్లో డబ్బులు జమ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లతో గత ప్రభుత్వం రైతులను మోసం చేసిందన్నారు. కార్యక్రమంలో ఆయా సొసైటీల చైర్మన్‌లు గోనె మైసిరెడ్డి, బొబ్బల అశోక్‌రెడ్డి, మండల ప్రత్యేక అధికారి, డీఆర్‌డీఓ పీడీ వసంత, డీసీఎస్‌ఓ సరస్వతి, డీసీఓ రాజేందర్‌రెడ్డి, ఆర్డీవో శివ, డీపీఎం రాజేంద్రప్రసాద్, ఎమ్మార్వో శ్రీనివాస్, ఎంపీడీఓ రాములు, ఏపీఎం నరేందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ గిరగాని కుమారస్వామి, ఎర్రబెల్లి రాఘవరావు, కారుపోతుల వేణు, గిరగాని సుధారాణి, ప్రమీల, సీతవో మాసంపల్లి రణధీర్, మధుకర్‌రావు, సీసీ కె.వెంకటేశ్వర్లుతోపాటు సొసైటీల డైరెక్టర్లు, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సుధ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటం

వరంగల్ బ్యూరో, అక్టోబర్ 17, ప్రభాతవార్త : రాష్ట్రంలో గత మూడు సంవత్సరాలుగా విద్యార్థులకు ఇవ్వవలసిన 6,500 కోట్ల రూపాయల స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు నేటికి విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెలగాటమాడుతున్నదని వామపక్ష విద్యార్థి సంఘాల ఆగ్రహం వ్యక్తం చేశాయి. గురువారం హన్మకొండలో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కాకతీయ డిగ్రీ కళాశాల నుండి అశోక్ సెంటర్ వరకు విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించి, గంటసేపు రాస్తారోకో అనంతరం ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దీంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. ఈసందర్భంగా పి.డి.ఎస్.యు. ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. నరసింహారావు, ఏఐఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి బాషబోయిన సంతోష్, పిడిఎస్‌యు. వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మిశ్రీన్ సుల్తానా, యుఎస్ఎఫ్ఐ హన్మకొండ జిల్లా కార్యదర్శి మాలోత్ రాజేష్, ఏఐఎస్‌బి హన్మకొండ జిల్లా కన్వీనర్ పెండ్యాల సతీష్‌లు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగాన్ని సంక్షోభంలో నెట్టిందని, అన్నారు. అధికారంలోకి వస్తే రాష్ట్ర విద్యారంగాన్ని గాడిలో పెడతానని మాట తప్పారు. రాష్ట్రంలో ప్రభుత్వాలు మారిన విద్యార్థుల, తలరాతలు మాత్రం మారటం లేదని ఆవేదన వ్యక్త చేశారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఫీజు రియంబర్స్‌మెంట్ స్కాలరిషిప్ విడుదల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం, మైనారిటీ వర్గాల విద్యార్థుల చదువులు, జీవితాలు ప్రశ్నార్థకంగా మారుతున్నాయన్నారు. మరోవైపు రాష్ట్రంలో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలల యాజమాన్యాలు 10 రోజులు విద్యాసంస్థల నిరవధిక బంద్‌కు పిలుపునివ్వడంతో విద్యార్థుల విలువైన చదువులకు తీవ్ర ఆటంకం ఏర్పడుతున్నదని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల యాజమాన్యాలతో చర్చలు జరిపి, పెండింగ్ లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ సమస్యను పరిష్కరించి, విద్యార్థుల విద్య భవిష్యత్తు నాశనం కాకుండా చొరవ చూపాలని డిమాండ్ చేశారు. లేకపోతే వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే, మంత్రుల ఇండ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పిడిఎస్‌యు హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రంజిత్, ఏఐఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఊట్కూరి ప్రణీత్, ఏఐఎస్‌బి జిల్లా కో కన్వీనర్ రోహిత్, యుఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు మెరుగు రాకేష్ గౌడ్‌లతో పాటు విద్యార్థి సంఘాల జిల్లా నాయకులు అర్జున్, వేల్పుల చరణ్, ముషారఫ్ రాకేష్, హర్ష, వినయ్, అభిరామ్, మహేష్, కే ఇన్ తదితరులు పాల్గొన్నారు.


విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

వరంగల్ : వరంగల్ క్రైమ్, వరంగల్ విద్యా, వైద్యం,
ఖిలా వరంగల్, మామునూరు, వర్ధన్నపేట, గీసుగొండ.
హన్మకొండ : హన్మకొండ టౌన్,ఖాజీపేట, దామెర,
ధర్మసాగర్, వేలేరు, ఆత్మకూరు.

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364